నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
బుధవారం | 23 అక్టోబర్ 2024 | www.navatelangana.com

రాష్ట్రానికి జీపీపీ డిపో ఆదర్శం కావాలి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో సేవల్లో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపే బాధ్యత డిపో ఉద్యోగులపై ఉందని డిపో మేనేజర్ పవన్ అన్నారు. మంగళవారం డిపో ఉద్యోగులకు ప్రోత్సాహకంగా వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి, దసరా పండుగ సందర్భంగా డిపోలో ఉద్యో గులు సమిష్టిగా కష్టపడి అత్యధిక ఆదాయాన్ని సమకూర్చారన్నారు. ఇందుకు డిపో ప్రతి ఉద్యోగికి అభినందనలు తెలియజేశారు. దసరా పండుగ సందర్భంగా సమిష్టి కృషితో ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించరన్నారు. రాష్టంలోనే అత్యధిక ఓఆర్ సాధించి మొదటి స్థానంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోను నిలిపి నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా దీపావళి శుభకార్యాలు ముహుర్తాలు ఉన్నందున ఇదే స్ఫూర్తి కొనసాగించి, రాష్టం లోనే ఆదర్శవంతమైన డిపోగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో కొనసాగించాలని కోరారు. ఈ కార్యకమంలో డిపో ఏఎం టి.బాబు నాయక్, సూపర్ వైజర్‌లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- దౌల్తాబాద్ ఏపీఎం యాదగిరి



నవతెలంగాణ-రాయపోల్: మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడం కోసం ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెడుతుందని దౌల్తాబాద్ ఏపీఎం యాదగిరి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో మహిళా సంఘాల సభ్యులకు 1450 అసిలి జాతి నాటుకోడి పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళ సంఘ సభ్యులకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వారి కుటుంబ ఆదాయాన్ని పెంచడం కోసం నాటు పెరటి కోళ్ల ఇవ్వడం జరుగుతుందన్నారు. కోడి పిల్లలకు, వ్యా క్సినేషన్ టీకాలు పూర్తి చేయించి ఆరు వారాల కోడి పిల్లలను మహిళ సంఘాల సభ్యులకు అందజే యడం జరిగిందన్నారు. ఈ కోడి పిల్లలను జాగ్రత్తగా పెంచి పోషించుకొని మద్దతు ధరకు విక్రయిం చుకోవడం ద్వారా మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించవచ్చున్నారు. ఇలాంటి అవకాశాన్ని మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోడి పిల్లలు ఇంకా అవసరమున్న వారు. గ్రామ సంఘం వివోఏల వద్ద వివరాలు తెలిపి పేరు నమోదు చేసుకోవాలన్నారు. సీసీలు, నాగరాజు, లక్ష్మణ్, సునీత, బాలరాజు, వైకుంఠం, వివోఏలు, మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పీడబ్ల్యుడీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

నవతెలంగాణ-చౌటకూర్

చౌటకూర్ పీడబ్ల్యూడీరోడ్ నుండి కొన్యాల చౌరస్తా వరకు (మూడు కి.మీ)ల నిర్మాణానికి రెండు కోట్ల పది లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజానరసింహ కృషితో నిధులు విడుదల కావడ ంతో.. గ్రామ ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

విద్యుత్‌షాక్‌తో ఆర్టిజన్ కార్మికుడు మృతి

నవతెలంగాణ-ఝరాసంగం


(ఫైల్)

ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజులు బిగిస్తున్న హెల్పర్ విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన ఝరాసంగం మండల పరిధిలోని చిల్కేపల్లిలో మంగళవారం సాయంత్రం జరిగింది. సంబంధిత అధికారులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. చిల్కేపల్లి గ్రామంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోవడంతో దాన్ని బిగించిన అనంతరం ఫ్యూజులు వేయడానికై విద్యుత్ శాఖలో (ఆర్టిజన్) హెల్పర్‌గా పనిచేస్తున్న నవీం కుమార్(35) మంగళవారం సాయంత్రం త్రీ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ పైకి ఎక్కాడు. అక్కడ ఆకస్మికంగా విద్యుత్ సరఫరా జరగడంతో షాక్‌కు గురై కింద పడ్డాడు. ట్రాన్స్ఫార్మర్ దగ్గర నరికేసిన చెట్ల కొమ్మలు, రెమ్మలు పడి ఉన్నాయి. నరికేసిన కొమ్మలు అతని శరీర భాగంలో బలంగా గుచ్చుకోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఒక పాప, బాబు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న సంబంధిత విద్యుత్ అధికారులు అక్కడికి చేరుకొని పోస్ట్ మార్టం నిమిత్తం శవాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

డీడీఎస్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ

నవతెలంగాణ-జహీరాబాద్



డీడీఎస్ కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో జహీరాబాద్ మండలం ఒంటెల్లగడ్డ తండా, జీడిగడ్డ తండా, సిద్దాపూర్ తండాలో రైతు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. లింగాకర్షక బుట్టలు, వేప నూనె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త వీ.రమేశ్ మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన కంది రకం (టిడిఆర్‌జి-59) ఫ్యూజేరియం ఎండు తెగులును, స్టేరిలిటీ మొజాయిక్ వైరస్ తెగులును బాగా తట్టుకుంటుందన్నారు. మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు నివారణకు లీటరు నీటికి 5 మిల్లీలీటర్ల వేప నూనె పిచికారి చేయాలన్నారు. ఉధృతి ఎక్కువ ఉంటే దశపర్ణి కాషాయం 5 లీటర్లు ఎకరకు సరిపోయే నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఎకరాకు 10 లింగాకర్షక బుట్టలు అమర్చి పురుగు ఉధృతిని నివారించవచ్చు అన్నారు. ఎండు తెగులు నివారించడానికి తట్టుకునే రకాలు ఆశ, హనుమ, మన్యం కొండ కంది మరియు మారుతి వేసుకోవాలన్నారు. ఎండు తెగులు నివారించడానికి ట్రికోడర్మ విరిడి 10 గ్రాములు కిలో విత్తనానికి పట్టించి విత్తుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 78 మంది రైతులకు 800 లింగాకర్షక బుట్టలు మరియు 78 లీటర్ల వేప నూనె రైతులు పంపిణీ చేశారు.

తహసీల్దార్ కార్యాలయంలో పురుగు మందుతో రైతు కలకలం..



నవతెలంగాణ-వర్గల్

మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యక్రమంలో ఓ రైతు పురుగుల మందు తాగుతానని కలకలం సృష్టించాడు. తన భూమిని ఇతరుల పేరుపైకి రెవెన్యూ అధికారులే మార్చారని విమర్శించారు. తన భూమి తన పేరు పై వచ్చేలా చర్యలు తీరుకోవాలని, లేదంటే తహసీల్దార్ కార్యాలయంలో పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని రైతు వెల్లడించాడు. వివరాల్లోకి వెళితే సిద్ధిపేట జిల్లా వర్గల్ మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన ఉప్పరి (సందిల) పోచయ్య కి సంబందించిన 1.02 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అదే గ్రామనికి చెందిన ఉప్పరి పోచయ్య కొడుకు రామస్వామి అనే వ్యక్తి పేరు మీదికి 37 గుంటలు పౌతి అయిందని చెప్పారు. నేను బతికున్న గాని నా భూమిని వేరే వారి పేరు మీదకి ఎలా మారుస్తారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్య అధికారులే మార్చరాని అభియోగించాడు. తమ భూమి ఇతరుల పేరు పై ఎందుకు వస్తుందని ఎమ్మార్వో అడగగా తమ సమస్యను కలెక్టర్ దృష్టికితీస్కెళ్లాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో భూమి గురించి అడగగా తహసీల్దార్ కార్యాలయంకి వెళ్ళమని సూచించారు. బాధితుడు గత నాలుగేండ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న తన భూ సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన చెంది మంగళవారం పురుగుమందు డబ్బుతో తహసీల్దార్ కార్యాలయంలోకి ప్రవేశించి ఎమ్మార్వో ముందు పురుగుల మందు తన భూ సమస్య పరిష్కరించాలని లేదంటే పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకుంటానని రైతు ఆందోళన చేసాడు. రైతు పోచయ్యకు సంబంధించిన భూమి 2019 ఏడాదిలో పేరు మారిందని, భూ సమస్య పరిష్కారానికై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళమని మండల తహసీల్దార్ బాలరాజు తెలిపారు.

ఛలో హైదరాబాద్ పోరుబాట గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-సిద్దిపేట

మాజీ సర్పంచ్‌లు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వచ్చేనెల 4న చేపట్టే ఛలో హైదరాబాద్ పోరుబాట గోడపత్రిక ఆవిష్కరణను మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్‌ల రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు సర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని అన్నారు. సర్పంచుల పెండింగ్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవట్లేదని, నవంబర్ 4న ఛలో హైదరాబాద్ పోరుబాట పెద్దమ్మ తల్లి బంజారా హిల్స్ దగ్గర నుంచి ప్రారంభం కానుందని, రాష్ట్రంలో ఉన్న సర్పంచులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంపక నాగయ్య, కోశాధికారి పూడూరి నవీన్ గౌడ్, జిల్లా సర్పంచ్‌లు శాతరాజుపల్లి అంజనేయులు, అజీజ్, కొమ్ము రాజయ్య, మద్దికుంట నవీన్, పల్లె నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సంధ్య 9359-9 సన్నరకంతో అధిక దిగుబడులు



నవతెలంగాణ-చేగుంట

నూజివీడు సీడ్స్ సంధ్య 9359-9 సన్నరకం వరి సాగుతో రైతులు అధిక దిగుబడులు పొందచ్చని కంపెనీ సీసీఓ శరత్ కురణ, వీపీ సతీష, ఆర్ఎం శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. చేగుంట మండలంలోని చిన్న శివునూర్ గ్రామంలో రైతు సాగు చేసిన సంధ్య 9359-9 సన్నరకం వరిని మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి.. ఆ వంగడం గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూజివీడు సీడ్స్ రైతుల అవసరాలకు తగ్గట్టుగా నూతన వంగడాలను అందిస్తున్న దన్నారు. అందులో భాగంగా సంధ్య 9359-9 అనే సన్నరకం వంగడాన్ని రైతులకు అందుబాటులో తీసుకువచ్చిందన్నారు. ఈ రకం సాగులో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. అంతేకాకుండా చీడ పీడలను సమర్థవంతంగా తట్టుకుంటుందన్నారు. తద్వారా రైతలకు క్రిమీ సంహారక మందుల ఖర్చులు తగ్గుతాయన్నారు. ఈ రకంలో ఒక్కో గోలకు 350 నుండి 400 వరకు గింజలు వుంటాయన్నారు. అదేవిధంగా హెచ్‌ఆర్ఆర్ 68శాతం ఉండడం వలన నూకశాతం తక్కువగా ఉంటందన్నారు.ఈ రకం ఖరీఫ్, రబీ రెండు సీజన్లకూ అనుకూలమన్నారు. రబీలో చలిని తట్టుకుని పంట ఎదుగుదల మంచిగా ఉంటుందన్నారు. కాబట్టి రైతులు సంధ్య 9359-9 సన్నరకం వరి సాగు చేసి ఆర్థికంగా పరిపుష్టి చెందాలని ఆకాంక్షించారు.

అకాల వర్షం... తడుస్తున్న ధాన్యం



- టార్పాలిన్లు, షెడ్లు లేక తిప్పలు
- 17 శాతం తేమ కోసం ఆరబోయక తప్పని వైనం
- సిద్దిపేట, మెదక్‌లో పలు చోట్ల తడిసిన ధాన్యం కుప్పలు
- ఆరుబయట కొనుగోలు కేంద్రాలు పెట్టడం వల్లే నష్టం
- గ్రామీణ గోదాములు, మార్కెట్లు నిర్మించాలి : సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అకాల వర్షాల వల్ల అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్ వరి కోతలు షురూ అయిన ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే వరి కోతల పనులు నడుస్తున్నాయి. సిద్ది పేట, మెదక్ జిల్లాలో వరి అత్యధికంగా 7 లక్షల ఎకరాల వరకు సాగైంది. సంగారెడ్డి జిల్లాలో కూడా లక్ష ఎకరాల వరకు సాగైంది. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అధికారులు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే 60 శాతం కేంద్రాల్ని ప్రారంభించారు. ఇంకొన్ని చోట్ల కోతల పనులు జోరందుకోలేదు. సంగారెడ్డి జిల్లాలో 186, మెదక్ జిల్లాలో 497 కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటికే 234 కేంద్రాల్ని ప్రారంభించి వడ్లు కొనుగోళ్లు చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా 417 కేంద్రాలకు గాను ఇప్పటికే 200 వరకు ప్రారంభించారు. అయితే ఖరీఫ్ సీజన్ వరి కోతల సమయంలో వాతావరణం పొడిగా ఉండనందున వడ్లు పచ్చిగా ఉంటాయి. దీంతో రైతుల వడ్లను తెచ్చి మార్కెట్లలో ఆరబోసుకుంటారు. 17 శాతం తేమ కంటే ఎక్కువ ఉంటే మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయడానికి అధికారులు నిరాకరిస్తారు. ప్రతి రైతు మార్కెట్లో పోసిన ధాన్యం రాసిని ముందుకు తేమ శాతాన్ని నిర్ధారించిన తర్వాతే కాంట వేస్తారు. అందుకే రైతులు తమ వడ్లను పట్టాలు పర్చి ఆరబోసుకుం టున్నారు. రెండు మూడు రోజులు ఆరబోస్తే కానీ..? వడ్లు 17 శాతం తేమకు రావు. ఇంతలో అకాల వర్షాలు కురుస్తుండడంతో వడ్లు రాసి చేసి పట్టాలు కప్పేస్తు న్నారు. ఇలా ఐదారు రోజులుగా రైతులు వడ్లను ఆరబెట్టుకోవాల్సి వస్తుంది.

అకాల వర్షాలతో తడుస్తున్న ధాన్యం

సోమవారం సిద్ది పేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలో భారీ అకాల వర్షం పడింది. దీంతో సిద్దిపేట, నంగునూరు, దుబ్బాక,, మెదక్, నిజాంపేట, రామాయంపేట, సంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో ఆయా మార్కెట్లలో ఆరబోసిన వడ్లు తడిసిపోయాయి. కొన్ని మార్కెట్లల్లో వరద నీటితో ధాన్యం కొట్టుకుపోయింది. ఆరబోసిన ధాన్యం ఎండిన సమయంలో వర్షం పడడంతో తడిసి ముద్దయ్యాయి. దీంతో మరో వారం రోజుల పాటు ధాన్యాన్ని ఆరబోసుకోవాల్సి వస్తది. తడిసిన ధాన్యం రంగు మారే అవకాశ ముంది. కొందరు రైతులు ఇప్పుడిప్పుడే ధాన్యం తెచ్చి రాసులు పోశారు. ఆరబోసుకుందా మంటే వర్షాలతో జంకుతున్నారు. ముం దస్తుగా కొనుగోళ్లు ప్రారంభించిన కేంద్రాల్లో బస్తాల్లో నింపిన ధాన్యం కూడా తడు స్తుంది. రవాణా చేసే ప్రక్రియ ఇంకా ఊప ందుకోలేదు. కొందరు రైతులు తమ పొలాల వద్దనే వడ్లను ఆరపెట్టి మార్కె ట్లకు తీసుకువస్తారు. పొలాల వద్ద ఆరబెట్టిన ధాన్యం సైతం వర్షాలతో తడుస్తున్నాయి.

> వరి కోతలు ఊపందుకుంటున్న వేళ అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే కోతలు కోసిన రైతులు ధాన్యాన్ని అమ్ముకునేందుకు మార్కెట్లకు తీసుకొచ్చారు. కొందరు కోత కోసేందుకు సన్నద్ధమవుతున్నారు. మార్కెట్లకు ధాన్యం వస్తున్న సమయంలో భారీ అకాల వర్షాలు కురుస్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండడంతో వడ్లు, మక్కలు తడుస్తున్నాయి. పత్తి చేళ్లల్లో కూడా విచ్చుకున్న పత్తి తడుస్తోంది. ఆరిన పత్తిని ఏరుకుని అమ్ముకునే సమయంలో వర్షాలు పడడంతో పత్తి తడిసి రంగు మారే ప్రమాదముందని రైతులు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని ఆరుబయటే పెట్టడంతో వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మార్కెట్ యార్డుల్లో కేంద్రాలు పెట్టిన తేమ శాతం 17కు మించకుం దా ఉండేందుకు వడ్లను ఆరబెట్టాల్సి వస్తుంది. వర్షం పడిన సమయంలో టార్పాలిన్లు కపుకునే వీల్లేక పోవడంతో పలు చోట్ల ధాన్యం రాసులు తడిసి ముద్దయ్యాయి.

ఆరుబటయే కొనుగోలు కేంద్రాలు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని 90 శాతం ఆరుబయటే ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాల్లోనే వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో కేంద్రాలు పెట్టిన ధాన్యం రాసులు మాత్రం ఆరుబయటే పోసుకోవాలి. ఐకేపీ, పీఏసీఎస్, సివిల్ సప్లయి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పై కప్పులు లేకపోవడంతో ఆరుబయటే ధాన్యం కుప్పలు పోసుకుంటున్నారు. ఆరబోసిన ధాన్యం, కుప్పలు పోసిన ధాన్యం సైతం వర్షపు, వరద నీటితో తడుస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా ఉండేందుకు పై కప్పుగా కప్పుకునేందుకు సరిపడ టార్పాలిన్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా చాలా చోట్ల అరకొరగానే ఉన్నాయి. రైతులు కొనుగోలు చేసుకున్న పట్టాలను కప్పుతున్నా అవి వర్షపు నీటిని ఆపట్లేదు. టార్పాలిన్లు సరిపడ లేకపోవడంతో వర్షాల వల్ల వడ్లు తడిసి నష్టమేర్పడుతుందని రైతులు పేర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెట్టిన ప్రతి చోట కూడా మార్కెట్‌ను నిర్మిస్తామని స్థలాల్ని సేకరించారు. నిధులు కూడా మంజూరు చేసినట్లు ప్రకటించారు. కానీ..! గ్రామీణ మార్కెట్ల ఏర్పాటు కార్యరూపం దాల్చలేదు. ఈదురుగాలులు వీస్తూ వర్షం కురుస్తుండడతో కప్పిన పట్టాలు కూడా కొట్లుకుపోయి ధాన్యం తడుస్తుంది. గ్రామీణ మార్కెట్లను నిర్మించడం ద్వారా శాశ్వత పరిష్కారం చూపాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

అధికారుల పర్యటన

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్లు, వర్షాలకు వడ్లు తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రతలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు సమీక్షా సమావేశాల్లో చెబుతున్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కొల్చారం మండలంలోని కొనుగోలు కేంద్రాల్ని పరిశీలించారు. అక్కడ ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిని అడిగి తెల్సుకున్నారు. వర్షాలు కురుస్తున్నందన టార్పాలిన్లను సరిపడ అందుబా టులో ఉంచాలని సూచించారు. వర్షాలు కురుస్తు న్నందున వాతా రణ మార్పుల్ని గమనిస్తూ ధాన్యం కాంటా వేయడం, రవాణా చేయడంలో జాగ్రతలు తీసుకోవాలన్నారు. సరిపడ గన్నీ బ్యాగుల్ని అందుబా టు లో ఉంచి తేమ శాతం సరిగ్గా ఉన్న వడ్లను ఎప్పటిక ప్పుడు కాంటా వేసి మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు.

గ్రామీణ మార్కెట్లు నిర్మించాలి: ఆముదాల మల్లారెడ్డి, సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి

ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ ఆరుబయటే నిర్వహిస్తున్నందన అకాల వర్షాల వల్ల వడ్లు తడిసి రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు పెట్టిన ప్రతి చోట కూడా గ్రామీణ మార్కెట్లు నిర్మించడం ద్వారా శాశ్వత పరిష్కారం చూపాలి. ప్రస్తుత సీజన్‌లో వర్షాలు కురుస్తున్నందున సరిపడ టార్పాలిన్లు రైతులకు ఇచ్చి వడ్లు తడవకుండా చూడాలి. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలి.

ప్రశ్నించడమే ప్రగతికి సోపానం

- గీతం చర్చాగోష్ఠిలో వక్తలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఏదైనా తెలియని అంశం గురించి అడిగి తెలుసు కోవాలని, ప్రశ్నించేతత్త్వం ఆలోచనను పెంపొందించి, పురోగతికి తోడ్పడుతుందని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్‌లోని ట్రైనింగ్ అండ్ కాంపిటెన్స్ క్రాఫ్టర్స్ (టీసీడీ) ఆధ్వర్యంలో 'పని యొక్క భవి ష్యత్తును రూపొందించడం: బహుళ విభాగ నైపుణ్యాలు, జీవితకాల అభ్యాసం, వ్యక్తిగత గుర్తింపు' అనే అంశంపై మంగళవారం చర్చాగోష్ఠిని నిర్వహించారు. ఇందులో గీతం పూర్వ విద్యార్థులతో సహా విభిన్న పరిశ్రమ అనుభవం ఉన్న వ్యక్తులు పాల్గొని.. బహుళ విభాగ నైపుణ్యాల ప్రాముఖ్యతను గురించి ప్రస్తావిస్తూ, సాంకేతిక పురోగతులు అన్ని పరిశ్రమ లను పునర్నిర్మిస్తున్నాయన్నారు. రంగంతో సంబంధం లేకుం డా విభిన్న సామర్థ్యాలను అవలంబించడం చాలా అవస రమని హెచ్‌ఆర్ కన్సల్టెంట్ నేహా గుప్తా అన్నారు. విద్యా ర్థులు ధోరణులను గుడ్డిగా అనుసరించొద్దని, ఉపాధిని పెంపొందించే నైపుణ్యాలను పొందడంపై దృష్టి పెట్టాలని ఎర్నెస్ట్ అండ్ యంగ్ (ఈవై) ఇండియా కన్సల్టెంట్, గీతం పూర్వ విద్యార్థి శ్రీహర్ష సూచించారు. బీటెక్ (ఈసీఈ) చదివిన తాను క్లౌడ్ కంప్యూటింగ్-కి మారిన తన అనుభవాన్ని హిటాచీ వంటారాలో అడ్వాన్స్ క్లౌడ్ కన్సల్టెంట్, గీతం పూర్వ విద్యార్థిని ఐశ్వర్య భాస్కరభట్ల వివరించారు. కొత్త వాటిని నేర్చుకోవాలనే తపన, ప్రశ్నించే తత్త్వం, జీవితకాల అభ్యాసాలు వ్యక్తి ఎదుగుదలకు తోడ్పడతాయన్నారు. కార్పొరేట్ ఉద్యోగాన్ని వదిలి సొంత కన్సల్టింగ్ సంస్థను స్థాపించడానికి జరిగిన పరివర్తనపై మూవ్‌మెంట్స్ కన్స ల్టింగ్ వ్యవస్థాపకుడు, డెలాయిట్ పూర్వ ఉపాధ్యక్షుడు దీపక్ లాల్ మాట్లాడుతూ.. నైపుణ్యాలను నేర్చుకోవడం, వాటిని వ్యక్తిగత బ్రాండింగ్-లోకి అనువదించడం, అవకాశాలు వచ్చినప్పుడు వాటిని గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పరివర్తన ఒక్క రోజులో జరగదని, విద్యా ర్థులు సరైన దిశలో అవకాశాల కోసం అప్రమత్తంగా ఉండా లని శ్రీహర్ష సూచించారు. వ్యక్తిగత బ్రాండ్-ను పెంచుకోవ డానికి లింక్డ్‌ఇన్ మంచి వేదికని నేహా అభిప్రాయ పడ్డారు. సాఫ్ట్ స్కిల్స్, నెట్‌వర్కింగ్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇది వారి కెరీర్‌పై



గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని ఐశ్వర్య అన్నారు. విద్యార్థులు తమ సొంత వెంచర్లు ప్రారంభి ంచడానికి వెనుకాడవద్దని, ప్రాథమిక అంశాలపై మంచి అవగాహనను ఏర్పరచుకోవాలని విద్యార్థులను ఆమె ప్రోత్స హించారు. ఈ సంద ర్భంగా వారు సంధించిన పలు ప్రశ్నలకు ప్యానలిస్టులు సందర్భోచిత జవాబులిచ్చి ఆకట్టుకు న్నారు. బీటెక్ విద్యార్థులు బి.వంశిక సాయి, ఎం.అక్షిత ఈ చర్చాగోష్ఠిని సమన్వయం చేయగా, డాక్టర్ రూత్ జర్ఞోమాని హౌజెల్ వందన సమర్పణ చేశారు. టీసీడీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జీసీజీసీ డైరెక్టర్ డాక్టర్ మమతారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమాకాంత్ బాల్, టీసీడీ ఇంటర్న్ వై.వైష్ణవ్ కిరీటి, సంప్రీత్ పార్సి, వినమ్ర వాస్వానీ, పలు విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదివాసీల వేగు చుక్క కొమురం భీమ్

నవతెలంగాణ-పటాన్‌చెరు



తెలంగాణ విముక్తి కోసం, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తనదైన శైలిలో పోరాడిన పోరాట యోధుడు కొమురం భీమ్ అని మెదక్ పార్లమెంటు కంటెస్టేడ్ కాంగ్రెస్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. కొమురం భీం జయంతి సందర్భంగా మండలంలోని చిట్కుల్ లోని క్యాంపు కార్యాలయంలో కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ.. ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వారితో విరోచితంగా పోరాడిన పోరాట యోధుడు కొమరం భీమ్ అన్నారు. ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి అణగారిన వర్గాలకు ఆత్మబంధువుగా మారాడన్నారు. అడవులను నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసీలపై నిజాం సర్కార్ పాశవిక చర్యలకు పాల్పడిన సందర్భంలో 'జల్, జంగల్, జమీన్' నినాదంతో నిజాం సర్కారుపై భీకరంగా పోరాడి వీర మరణం పొంది ఆదివాసుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని కొనియాడారు. ఆ మహావీరుడు పోరాట స్ఫూర్తిని నేటి తరం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వి నారాయణరెడ్డి, మురళీ,గోపాల్, ఉశ్శ శంకర్, మన్నే రాఘవేంద్ర, కంజార్ల రవి,విష్ణువర్ధన్, పృట గోపాల్, సోములు, మల్లేశం, మనోహర్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోండి



నవతెలంగాణ-రామచంద్రాపురం

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకోవాలని టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి, మానేరు విద్యా సంస్థలు చైర్మెన్ కె.అనంత రెడ్డి, కరీంనగర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.రాఘవేంద్రరెడ్డి, అన్నారు. పటాన్చెరు ఓటర్ ఎన్రోల్మెంట్ కాంపెయిన్‌లో భాగంగా మంగళవారం రామచంద్రాపురం పట్టణంలోని స్కాలర్స్ స్కూల్‌లో ప్రైవేటు విద్యాసంస్థల యజమానులతో సమావేశం నిర్వహించారు. రాబోయే కరీంనగర్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు పెద్ద సంఖ్యలో ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, పటాన్చెరు అధ్యక్షుడు సాయితేజ, రాంచంద్రారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, విలియమ్స్, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 10న 'పిల్లల పండుగ'



నవతెలంగాణ-జహీరాబాద్

వచ్చేనెల 10వ తారీఖున 3వ జహీరాబాద్ పిల్లల పండుగను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కన్వీనర్ డాక్టర్. విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం జహీరా బాద్‌లోని శ్రామిక్‌విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌జి ఓ కాలనీలోని కార్యాలయంలో గోడపత్రిక ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కన్వీనర్ డాక్టర్ ఎ.విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఈ పండుగలో 80కి పైగా స్కూల్స్ నుంచి 3000 మంది విద్యా ర్థులు పాల్గొన్నట్లు తెలిపారు. సబ్‌జూ నియర్స్, జూనియర్స్, సీనియర్స్ మొదలైన 3 కేటగిరీల నుంచి 30కు పైగా ఈవెంట్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పిల్లల పండుగ నవంబర్ 10 ఆదివారం ఉదయం 9గం. నుండి సాయంత్రం 5గం. వరకు పస్తాపూర్ రోడ్‌లోని ఆర్ఎల్ఆర్ స్కూల్లో నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం మేనేజి ంగ్ ట్రస్టీ బి. రాంచందర్, కార్యదర్శి డాక్టర్ కె.శివబాబు, ట్రెజరర్ మహిపాల్, బి.వెంకటేశ్, పూలమ్మ, శ్వేత, రామ చంద్రయ్య టీచర్, లక్ష్మి టీచర్, నర్సింలు, పవన్, చంద్రశేఖర్ రెడ్డి,ఐ.ప్రతాప్ కుమార్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిలో వాటా ఇవ్వడం లేదని వ్యక్తి ఆత్మహత్య

- దహన సంస్కారాలు అడ్డుకున్న మృతుని భార్య, బంధువులు



నవతెలంగాణ-సదాశివపేట

ఆస్తిలో తనకు వాటా ఇవ్వకుండా తన సోదరి భర్తకు భూమిని సేల్‌డీడ్ చేయడంతో మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే మృతుని భార్య పేరు మీదకు భూమిని చేసే వరకు దహన సంస్కారాలు చేసేది లేదని మృతుని బంధువులు అడ్డుకున్నా రు. దాంతో నాలుగురోజుల పాటు దహన సంస్కారాలు నిలిచిపోయాయి. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘట న సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధి తంగేడిపల్లి గ్రామంలో జరిగింది. మృతుని బంధువులు, సీఐ మహేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. సిరిపురం రాములు(32) వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే వారి తల్లిదండ్రులకు చెందిన భూమిని తన తల్లి మానమ్మా, తండ్రి మాణయ్య, సోదరి రజితలు కలిసి సోదరి భర్త మల్లేశం పేరుపై రిజిస్ట్రేషన్ చేయించారు. దాంతో మనస్తాపానికి గురైన రాములు శుక్రవారం రాత్రి సీతాఫలం చెట్టుకు నైలాన్ తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా సదరు భూమిని మృతురాలి పేరు మీదకు చేస్తానని మల్లేశం చెప్పినప్పటికీ.. స్లాట్ బుక్ చేసిన సోమవారం రోజున ఫోన్ స్విచ్‌ఆఫ్ చేసుకోవడంతో మృతురాలి బంధువులు దహన సంస్కారాలను అడ్డుకు న్నారు. మృతుడి బామ్మర్ది రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సీఐ తెలిపారు.

కృత్రిమ పుర్రెను అమర్చిన హెూప్ న్యూరో వైద్యులు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణంలోని హెూప్ న్యూరో కార్డియాక్ హాస్పిటల్‌లో 45 ఏండ్లున్న వ్యక్తికి మొట్టమొదటిసారిగా కృత్రిమ పుర్రెను అమర్చామని హెూప్ న్యూరో వైద్యులు డాక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 45 ఏండ్లున్న మహేందర్‌రెడ్డికి జూలై 2న తలకు గాయమైందని.. దాంతో తలనొప్పి, వింత ప్రవర్తనతో ఆయన హెూప్ న్యూరో కార్డియాక్ హాస్పిటల్‌కి వచ్చాడన్నారు. అతనికి సిటీస్కాన్ చేయగా ఎడమవైపు మెదడు భాగంలో రక్తం గడ్డ ఉందని నిర్ధారించి ఆపరేషన్ ద్వారా రక్తం గడ్డను తొలగించామన్నారు. మరుసటి రోజే మళ్ళీ తీవ్ర రక్త స్రావం జరగడంతో ఆ పేషెంట్‌కి మళ్ళీ ఆపరేషన్ ద్వారా రక్తం గడ్డను తొలగించి, ఆ సమయంలో మెదడుకి ఎక్కువగా వాపు రావడం తో మెదడుపై వత్తిడిని నివారించే క్రమంలో కొంత పుర్రె భాగాన్ని తొలగించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఆ తరువాత ఐదు రోజుల్లో పేషెంట్ పూర్తిగా కోలుకుని ఇంటికి డిశ్చార్జ్ అయి వెళ్లాడన్నారు. మూడు నెలల తర్వాత, మెదడు వాపు పూర్తిగా తగ్గిన తర్వాత మళ్ళీ సిటీస్కాన్ చేసి తొలగించ బడిన పుర్రె ంభాగాన్ని 3డి రీకన్స్ట్రక్షన్‌తో దానికి సరిపడ టైటానియంతో చేయబడిన కృత్రిమ పుర్రె భాగాన్ని తయారు చేసి పేషెంట్‌కి అమర్చడం జరిగిందన్నారు. ఇది అమర్చిన రెండు రోజుల్లో పేషెంటనీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేమంగా డిశ్చార్జ్ చేసినట్లు చెప్పారు. ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన హెూప్ న్యూరో వైద్య బృందానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు.

నవజాత శిశువును వదిలి వెళ్ళిన గుర్తు తెలియని వ్యక్తులు

నవతెలంగాణ-సిద్దిపేట



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎస్ఎన్‌సీయూ వార్డ్‌లో అప్పుడే జన్మించిన మగ శిశువును అర్ధరాత్రి ఉయ్యాలలో గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్ళినట్లు ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. సిబ్బం ది వివరాలు ప్రకారం గుర్తుతెలియని వ్యక్తులు బయట డెలివరీ అయిన తర్వాత నవజాత శిశు వును ఆసుపత్రిలోని ఉయ్యాలలో వేసి వెళ్లిన ట్లు తెలిపారు. శిశువు 900 గ్రాముల బరువు మాత్రమే ఉందని, మెరుగైన చికిత్స అంది స్తున్నామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. పోలీసులకు సమాచారం అందించామని, వారు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

తారా డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మంగళవారం సందర్శించారు. ఎమ్మెల్యేకి కాలేజీ సిబ్బంది ఘనస్వాగతం పలికి సన్మానించారు. కాలేజీలోని వసతులపై, అభివృద్ధి పనులపై చర్చించారు. పలు సమస్య లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఆయన అత్యవసరంగా ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తా మన్నారు. గతంలో మంజూరు అయిన పెండింగ్ పనులు వాటి పురోగతిపై చర్చించి పూర్తి చేయడానికి అవసంమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజేందర్ రెడ్డి, మంగళపర్తి వెంకటేశం, వెంకటేశ్వర్లు, విజయేందర్ రెడ్డి, జలంధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వృథాగా మిషన్ భగీరథ నీరు..

వారం రోజులవుతున్నా పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-ఝరాసంగం



మండలంలోని ఈదులపల్లి గ్రామంలో పంచాయతీ భవన సమీపంలో దేవరంపల్లి బీటీ రోడ్డుపై మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి వారం రోజుల నుంచి నీరంతా వృథాగా పారుతుంది. అయినప్పటికీ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఓపక్క చాలా గ్రామాల్లో నీటి ఎద్దడితో ప్రజలు అల్లాడుతుంటే.. ఇక్కడ మాత్రం నీటి వృథా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు.

ఆదివాసుల హక్కుల కోసం కొమరం భీమ్ అలుపెరగని పోరాటం

నవతెలంగాణ-జహీరాబాద్



ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన విప్లవ గిరిజన నాయకుడు కొమరం భీమ్ అని ఎమ్మెల్యే మాణిక్‌రావ్ అన్నారు. కొమురం భీమ్ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జహీరాబాద్ మండలా ధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండలాధ్యక్షులు వెంకటేశం, ఇప్పేప ల్లి సొసైటీ చైర్మెన్ మచెందర్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలికి మాజీ ఎమ్మెల్యే నివాళి..



నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట మండలంలోని బాచేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల వెంకట్‌రెడ్డి తల్లి శకుంతలమ్మ మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆమె మృతదేహానికి నివాళర్పించారు. ప్రగాఢ సానుభూతిని తెలిసి వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి.. మనోధైర్యాన్ని అందించారు. ఎమ్మెల్యేతో పాటు పార్టీ మండలాధ్యక్షులు రామ్ సింగ్, తాజా మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షులు దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే దారి కోసం వినతులు ఇచ్చినా స్పందన లేదు

నవతెలంగాణ-రామచంద్రాపురం



రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న తెల్లాపూర్ రైల్వే స్టేషన్‌కు దారి ఏర్పాటు చేయాలని అధికారులకు, రాజకీయ నాయకులకు వినతిపత్రాలు అందజేసినా.. స్పందన లేదు అని బీఆర్ఎస్ నాయకులు ఉమేష్ తెలిపారు. వెంటనే రైల్వే స్టేషన్ వద్ద దారి సులభతరం చేసి ఈ ప్రాంత ప్రజలకు రైల్వే మార్గాన్ని వినియోగించుకునేందుకు దోహదపడాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా వెంటనే రైల్వే స్టేషన్ వద్ద బ్రిడ్జి ఏర్పాటు చేసి రాకపోకలు సాగించేందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చట్టాలపై రైతులకు అవగాహనా సదస్సు



నవతెలంగాణ-జహీరాబాద్

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో హుగెల్లి అగ్రి లీగల్ ఎయిడ్ రైతువేదికలో రైతులకు చట్టాలపై అవగాహనా సదస్సును మంగళవారం నిర్వహించారు. బార్ వైస్ ప్రెసిడెంట్ మానెన్న ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి రైతులకు చట్టాలపై అవగాహన కల్పించారు. వయో వృద్ధుల సంరక్షణ చట్టం గురించి వివరించారు. ప్రతీ రైతు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులకు వ్యవసాయ సంబంధిత అంశాలపై ఏ సమస్యలున్నా.. ఇక్కడ ఉన్న సహాయ కేంద్రాన్ని సంప్రదించవచ్చని సూచించారు. రైతులు అడిగిన సందేహాలకు న్యాయవాదులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రదీప్, చంద్రం, రాములు పారాలీగల్ వాలంటీర్, రైతులు పాల్గొన్నారు.

వట్‌పల్లి ఎస్సైగా విట్టల్..

నవతెలంగాణ-వట్‌పల్లి



వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా విట్టల్‌ను జిల్లా ఉన్నతాధికారులు సోమవారం రాత్రి కేటాయించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి డిస్టిక్ ట్రెనింగ్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ఆయన్ను ఇక్కడికి కేటాయించారు. ఓ కేసుకు సంబంధించిన పనిమీద స్టేషన్‌కు వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ మండలాధ్యక్షుడి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేయగా.. కాదన లేని పరిస్థితుల్లో అప్పటి ఎస్సై లక్ష్మణ్, రైటర్ ప్రతాప్‌లు కేక్‌ను తినిపించారు. ఇది తప్పు పట్టిన ఉన్నతాధికారులు ఎస్ఐని హైదరాబాద్‌కు సరెండర్ చేస్తూ బదిలీ వేటు వేశారు. రైటర్ ప్రతాప్‌ను సంగారెడ్డి సరెండర్ చేశారు. అప్పటినుండి రెండు నెలలు కావస్తున్నా వట్‌పల్లి స్టేషన్‌కు ఎస్సైని నియమించలేదు. దాంతో ఉన్న సిబ్బందినే అదనపు బాధ్యతలతో విధులు నిర్వహించాల్సి వస్తున్నది. ఈ నేపథ్యంలో వట్పల్లి స్టేషన్‌కు ఎస్సై నియామకమెప్పుడో అనే శీర్షికన సోమవారం రోజున వార్త ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన జిల్లా అధికారులు.. అదే రోజు రాత్రి వట్పల్లి స్టేషన్‌కు కొత్త ఎస్ఐని నియమించారు. కాగా రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నట్టు నూతన ఎస్ఐ విట్టల్ తెలిపారు.

జోగిపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట మున్సిప్ కోర్టు పరిధిలోని పట్టణ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మరెల్లి గ్రామానికి చెందిన సీనియర్ అడ్వకేట్ సంగమేశ్వర్, ప్రదాన కార్యదర్శిగా అక్సాన్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ అడ్వకేట్ హరినారాయణ వర్మ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని అడ్వకేట్ శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

17వ వార్డులో పచ్చదనం పరిశుభ్రత

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు తెలిపారు. కాలనీలోని జలగరి యాదగిరి ఇంటి వెనకాల నుండి ముదిరాజ్ సంఘం వరకు కందుకమును పూడ్చి వేయడానికి ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు, చెత్త చెదారం జెసిబి, మున్సిపల్ సిబ్బందితో మంగళవారం క్లీన్ చేయించినట్టు ఆయన తెలిపారు. వార్డులో ఉన్న సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాను అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అభివృద్ధి పనులు కూడా చురుకుగా కొనసాగుతున్నాయన్నారు. సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు.

శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికేట్లు అందజేత



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలో తెలంగాణ స్కిల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కుట్టుమిషన్ ట్రెనింగ్‌లో శిక్షణ పూర్తైన మహిళలకు సర్టిఫికేట్లను మున్సిపల్ చైర్మెన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ చింత గోపాల్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్‌కు సంబంధించిన వివిధ కోర్సులను శిక్షణ ఇచ్చి.. తెలంగాణ స్కిల్ డెవలప్మెంట్ సొసైటీ నుంచి సర్టిఫికెట్లను ఇప్పించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రమ, ప్రవీణ, శిక్షణ పొందిన మహిళాలు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఏబీవీపి సంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఆకాష్ మాట్లాడుతూ.. గత మూడేళ్లుగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించలేదన్నారు. వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ నిరసనలో ఏబీవీపీ నాయకులు ఉన్నారు.

ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించిన ఎస్పీ

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా పోలీసు ట్రెనింగ్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ట్రెయినీ కానిస్టేబుల్స్‌తో ఎస్పీ మాట్లాడుతూ.. 9 నెలల బేసిక్ ట్రెనింగ్ పూర్తి కావస్తున్న సందర్భంగా ఫైనల్ ఇండోర్ మరియు అవుట్ డోర్ పరీక్షలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం అవ్వాలన్నారు. ఫైనల్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మీ మీ జిల్లాలో పూర్తి స్థాయి పోలీసు కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించాలన్నారు. విధి నిర్వాహణలో అంకిత భావంతో పనిచేసి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీకంగా, మానసికంగా ధృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలమన్నారు. ఈ ట్రెనింగ్ అనంతరం కూడా రోజు వ్యాయామం చేసి ఫిట్‌గా ఉండాలన్నారు. పోలీసుశాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని ట్రెనీ కానిస్టేబుల్స్ కు సూచించారు. చెడు అలవాటులకు, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ విషయమై మనకు ఏది అవసరం, ఏది అనవసరం అని గుర్తెరిగి ముందడుగు వేయాలని అన్నారు. అనవసర లోన్స్ వంటి వాటి జోలికి వెళ్లి అప్పుల పాలు కావద్దని ట్రెనీ కానిస్టేబుల్స్‌కు జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డీటీసీ ప్రిన్సిపల్ ఎ.సంజీవ రావు, వైస్ ప్రిన్సిపల్ రమేష్ డీఎస్పీ, ఆర్ఐ శ్రీనివాస్, ఇండోర్, అవుట్ డోర్ ఇన్‌స్ట్రక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ ఎప్పుడో..?

నవతెలంగాణ-సంగారెడ్డి



'చేప పిల్లల పంపిణీ ఎప్పుడో' అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేపపిల్లల పంపిణీ పై ఇంకా సరైన స్పష్టత ఇవ్వలేదన్నారు. కొన్ని జిల్లా కేంద్రాల్లో 50 శాతం మాత్రమే చేపపిల్లల పంపిణీ చేస్తున్నట్లు ప్రకటనలు చేస్తున్నా.. ఆచరణలో మాత్రం లేదన్నారు. జులై నెలలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, చేపపిల్లలను పంపిణీ చేయాల్సి ఉన్నప్పటికీ.. చెరువులకు చేపపిల్లలు చేరే అంశంపై సందేహాలు కనిపిస్తున్నాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మత్స్యకారులు సంతోషంగా ఉండేవారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్య రంగానికి కేవలం రూ.16 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. గత ఏడాది తరహాలో పూర్తి స్థాయి చేప పిల్లల పంపిణీ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, మురళీ, విఠల్, సాయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట



రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందోల్ పీఏసీఎస్ సీఈఓ నరసింహులు అన్నారు. జోగిపేట మార్కెట్ యార్డ్ ఆవరణలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రంలోని విక్రయించాలని సూచించారు. ఏ గ్రేడ్ రకానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2300 మద్దతు ధర ప్రభుత్వం కల్పిస్తున్నదన్నారు. డబ్బులు కూడా త్వరిగతిన చెల్లిస్తామన్నారు. తేమ శాతం 17 ఉండేలా రైతులు చూసుకోవాలన్నారు. కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. టకార్యక్రమంలో పిఎసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఫీజు రియంబర్స్‌మెంట్స్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ. రాష్ట్రంలో దాదాపు రూ.8 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయన్నారు. మూడేండ్ల నుంచి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు, యాజ మాన్యాలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు, డిగ్రీ కళాశాలల యజమా న్యాలు బంద్ కూడా నిర్వహించి దీక్షలు చేపట్టారన్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు విద్యారంగా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్‌ను వెంటనే విడుదల చేయ వాల న్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోఆందోళన కార్యక్రమాలు నిర్వ హిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయ కులు, కుమార్,అభిషేక్,సాయి,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై కలిగి ఉండాలి



నవతెలంగాణ జహీరాబాద్

మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది సోమశేఖర్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో న్యాయ సహాయ కేంద్రంలో లీగల్ అవేర్నెస్ క్యాంపును ప్యానెల్ అడ్వకేట్ సోమశేఖర్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా చట్టాలు, బాల్య వివాహాలను అరికట్టడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, సఖి సేవలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్, స్థానిక పోలీస్ అధికారికి , మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారన్నారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పిఎల్‌వి ఈశ్వరమ్మ మహిళలు పాల్గొన్నారు.

సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్

నవతెలంగాణ-గుమ్మడిదల



సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు సూచించారు గుమ్మడిదల మండలంలోని కానుకుంట రైతు వేదికలో జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారుల ఆదేశానుసారం మంగళవారం కానుకుంట రైతు వేదికలో రైతులతో వ్యవసాయ అధికారి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ వానాకాలం వరి ధాన్యం కొనుగులు కు సంబదించి ప్రభుత్వ నిబంధనలు, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.లు. 500 బోనస్, ఎఫ్ఏఓ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రైతులు వెంకటేష గౌడ్, మల్లారెడ్డి, బలారెడ్డి, భిక్షపతి, వెంకటేష్, ఆర్.వెంకటేష్, మహేష్ , రాజు, నర్సిమారెడ్డి, రాజిరెడ్డి, మహేంద్రరెడ్డి, నర్సారెడ్డి, వినోద్, ఐలయ్య, ఏపిఎం శివకుమార్, ఏఈఓ ప్రణవి, సీసీ కృష్ణ, కల్పన, వివోఏ మహేశ్వరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించచమే లక్ష్యం

నవతెలంగాణ-జహీరాబాద్



బడీడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించడమే తమ లక్ష్యమని సీఆర్పీ అశోక్ అన్నారు. జహీరాబాద్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, గడక్‌తాండాలో గల పాఠశాలలో 2024-25 అకాడమిక్ సంవత్సరానికి సున్నా నమోదు ఉన్నది. దాంతో మండల విద్యాశాఖ అధికారి, షేకపూర్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు ఆదేశాలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శేఖాపూర్ కాంప్లెక్స్‌కు చెందిన ఎం.అశోక్ సిఆర్పీగాధక్ తండాలో ఇంటింటికి వెళ్లి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. బడి బయట ఉన్న 10 మంది పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించారు. ఇటీవల నూతనంగా నియామకమైన ఉపాధ్యాయురాలుకు ఈ పది మంది విద్యార్థుల పూర్తి వివరాలతో పాఠశాలకు తీసుకెళ్లి అడ్మిషన్ చేయించారు. ఇంకా ఆ గ్రామంలో బడి బయటి 5 మంది పిల్లలు ఉన్నట్లు సమాచారం ఉంది. ఉపాధ్యాయురాలు సహకారంతో సర్వే చేసి వారిని కూడా పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేస్తానని అశోక్ అన్నారు. అందుకు పిల్లల తల్లిదండ్రులు సహకరించాలన్నారు.

సమీకృత భవన సముదాయాన్ని వినియోగంలోకి తేవాలి

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణ నడిబొడ్డున రూ.11 కోట్ల ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్వెజ్ కమర్షియల్ కాంప్లెక్స్ దుకాణాలను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వేలం పాటలో దుకాణాలు పొందిన వారితో కలిసి బీఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ అధికారులు నిర్వహించిన వేలంపాటలో పాల్గొని రుసుం చెల్లించి 20 నెలలు గడుస్తున్నా.. తమకు దుకాణాలు అప్పజెప్పకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని దుకాణదారులు వాపోయారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల మున్సిపాల్టీకి ప్రతి నెల కిరాయి రూపంలో వచ్చే ఆదాయం కోల్పోవలసి వస్తుందన్నారు. వీలైనంత త్వరగా లబ్ధిదారులకు దుకాణాలను అప్పజెప్పి దీపావళి నుండి వారు అట్టి సమీకృత భవన సముదాయంలో వ్యాపారాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌తో విన్నవించాన్నారు. స్పందించిన అదనపు కలెక్టర్.. రెండు, మూడు రోజుల్లో దుకాణాలు పొందిన వ్యాపారస్తులతో సమావేశాన్ని నిర్వహిస్తామని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివప్ప, నరేష్ రెడ్డి, సందీప్ లబ్ధిదారులు గొల్ల సుభాష్, మహిపాల్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం పీఎస్‌ను సందర్శించిన ఎస్పీ



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మంగళవారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు ఉండాల్సిన కనీస వసతులు, సిబ్బంది బ్యారెక్స్ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. రోజువారీ పిటిషన్లను ఆన్లైన్లో నమోదు చేయాలని, పోలీసు స్టేషన్‌కు వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సిబ్బందికి సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్‌లో ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని ఎస్‌హెచ్ఓకు సూచించారు. తరచూ జరుగుతున్న ఆన్లైన్ మోసాలు, రోడ్డు ప్రమాదాలు భూసంభందిత మోసాలు వంటి అంశాలపై వివిధ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతిరోజు వెహికల్ చెకింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. నేరాల నియంత్రణ, నేర దర్యాప్తులో తోడ్పడే సీసీకెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ రూపేష్ పోలీసులకు సూచించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ మండలనికి చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ.1,76,000 సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే మాణిక్యరావు మంగళవారం పంపిణీ చేశారు. హెూతి(బి) గ్రామానికి చెందిన దివ్య భర్త రాంరెడ్డికి రూ.39,000, షేఖాపుర్ గ్రామానికి చెందిన షేక్ అహ్మద్ తండ్రి ఇస్మాయిల్ సాబ్‌కి రూ.18,000, ఖాసింపూర్ గ్రావ్రానికి చెందిన ప్రేమ్ రాజ్ తండ్రి తుక్కప్పకి రూ.11,000, బూచినెల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ తండ్రికి రూ.20,500, అనేగుంట గ్రామానికి చెందిన బేబీ వైష్ణవి తండ్రి బోయిని శ్రీనివాస్‌కి రూ.15,000, హెూతీ (బి) గ్రావ్రానికి చెందిన ప్రియాంక పాండయ్యకి రూ.18,000, బూర్దిపాడ్ గ్రామానికి చెందిన నర్సింహ రెడ్డి సంగారెడ్డికి రూ.32,000 సీఎం సహాయ నిధి చెక్కులను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, మచెందర్, పార్టీ జనరల్ సెక్రటరీ మోహన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు అమిత్, ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, సోషల్ మీడియా ఇంఛార్జి విజయ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి



నవతెలంగాణ-పుల్కల్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని మండల విద్యాధికారి శంకర్ అన్నారు. మండల పరిధిలోని పెద్దరెడ్డిపేట, రాయిపాడు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలలోని పలు రికార్డులను పరిశీలించారు. విద్యా బోధన ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందన్న ఉద్దేశంతో పిల్లలను చేర్పిస్తున్నారని.. కాబట్టి వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యా బోధన చేయాలన్నారు. విద్య మాత్రమే కాకుండా క్రీడల్లో కూడా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. బోధనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఉపాధ్యాయులను హెచ్చరించారు.

బ్యాటరీ లేక పనిచేయని నేషనల్ హైవే అంబులెన్స్



నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని తాడ్దాన్‌పల్లి చౌరస్తా వద్ద గల టోల్ ప్లాజా వద్ద ఉండే నేషనల్ హైవే 161కు చెందిన 1033 అంబులెన్స్‌లు బ్యాటరీ లేకపోవడంతో సరిగ్గా పనిచేయ ట్లేదని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్యాటరీ లేకపోవడంతో.. వాహనాన్ని నెట్టుకుంటూ స్టార్ట్ చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. అత్యవసర సమయంలో ఇలా జాప్యం జరిగితే ప్రాణాలే పోయే పరిస్థితి ఉన్నదని.. వెంటనే బ్యాటరీలు తెప్పించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



మంచినీటి ట్యాంకుల శుభ్రతపై శిక్షణ

నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా తాగునీటి గ్రామ సహాయకులు చూడాలని గ్రామీణ మంచినీటి అధికారి డిప్యూటీ డీఈ సాబేర్ హుస్సేన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మంచినీటి గ్రామ సహాయకులకు శిక్షణ ఇవ్వడం సంతోషకరమన్నారు. న్యాల్‌కల్ ఎంపీడీవో కార్యాలయంలో మంచినీటి సహాయకులకు రేపటి వరకు శిక్షణ ఉంటుందన్నారు. మంగళవారం జరిగిన శిక్షణా సదస్సులో డీఈ మాట్లాడుతూ.. మంచినీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో తాగునీటి పైపులైన్‌లు, నల్లాలు లీకేజీ లేకుండా చూడాలన్నారు. వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ శుభ్రతపై, చేతిపంపు ఎలా పరిశుభ్రంగా ఉంచాలి, చేతి పంపు సింగల్ ఫేస్ త్రి ఫేస్ మోటర్ స్టార్టర్ రిపేర్ మరమ్మత్తులు ఎలా చేపట్టాలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్, ఎంపీఓ సురేష్, టీఓఏ శిక్షకులు, మంచినీటి సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY

IA No. 437 OF 2024
IN
OS.No. 213 OF 2019

Between:
Patnam @Deva Anantham and others ...Plaintiffs
And
Patnam@Deva Pochamma and others ...Defendants

To
23. Chirolla Kavitha W/o. Vittal @ Ramesh, D/o. Patnam Laxmaiah, aged about: 28 yrs, Occ: Labour, R/o. Gopularam Village of Shankarpally Mandal, RR District.
24. Sulthanpuram Sumalatha W/o. Satish, D/o. Patnam Laxmaiah, aged about: 26 yrs, Occ: Housewife, R/o. Fasalwadi Village of Sangareddy Mandal, Sangareddy Dist.

(Proposed LRs of D11 i.e., D23 & D34)

NOTICE

To take notice that the plaintiffs filed a suit for partition and separate possession against the defendants and pending of the suit Defendant No. 11 was died I,e patnam laxmaiah as such we filed Lr petition to bring the legal hairs of patnam laxmaiah vide in I.A. No.437 of 2024 same case is posted to 23-10-2024 for your appearance before the Hon'ble II Additional Dist judge court at Sangareddy, at about 10.30 a.m., by person or through counsel failing which the matter will be decided against you.

// BY COURT ORDER //

T. Sathyanarayana,
B.Arjun
M.Madhu Mohan
Advocates, Sangareddy.
Date: 22.10.2024.
Place: Sangareddy.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY

I.A. No. 656 of 2024
IN
O.S.No. 1668 of 2022

Between:
Rekha bhai ...Petitioners/Plaintiffs
And
Maheshwar Lal (died per Lrs) Sangeetha, & Others ...Respondents/Defendants

To
1. Sangeetha, W/o. Late. Maheshwar Lal aged about 37 years, Occ: House wife,
2. Nahan S/o. Maheshwar Lal, aged about 15 years,
3. Nandini, D/o. Maheshwar Lal, aged about 16 years,
4. Anni bai, W/o. Rathan, D/o. Shiva Lal aged about 35 years, Defendant No. 1 to 4 all are R/o. H.No.2-1-121/2, Sadashivpet, Municipality, Sangareddy District.

NOTICE

Take notice that my client Rekha bhai filed suit for partition and separate possession against Defendant suit schedule property and the same is Preliminary decreed by the Hon'ble I Addl. Junior Civil Judge At Sangareddy Vide O.S.NO. 1668 of 2022 and the petitioner/plaintiff herein filed an I.A No. 656 of 2024 for appointment of advocate commissioner to make partition and separation possession of suit schedule property with the assistance of Municipal Commissioner Sadashivapet and the said I.A. is coming for your appearance on dated 05/11/2024 before the Hon'ble I Addl. Junior Civil Judge At. Sangareddy that your are hereby directed to appear before the Hon'ble I Addl. Junior Civil Judge At. Sangareddy by 10.30 A.M. on 05/11/2024 either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//

T. Prabhakar
Advocate. Sangareddy.
Cell No: 9866758827

ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఎల్‌ఓతో సమావేశం

- ఫామ్ 18,19 లపై అవగాహన
- మనోహరాబాద్ తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

బీఎల్‌ఓల పరిధిలోని గ్రామాల్లో పట్టభద్రులకు, టీచర్లకు ఎమ్మెల్సీ ఎన్నికల గురించి సమాచారాన్ని అందజేయాలని మనోహరాబాద్ తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. రెవిన్యూ డివిజినల్ అధికారి, తూప్రాన్ ఆదేశాల మేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఫారం18, 19ల గురించి వివరించారు. అదేవిధముగా తమ తమ గ్రామాల్లో ఉన్నటువంటి పట్టబద్రులకి ఉపాధ్యాయులకు సమాచారం అందించాలని ఫారం 18 మరియు 19 లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కౌశిక రెడ్డిలతోపాటు బీఎల్వోలు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు..

- అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం
- మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో వెల్దుర్తి నుంచి మెదక్ వెళ్లే రహదారి పక్కన 23, 32 సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు నిర్మించారంటూ ఆరోపిస్తూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు వచ్చిన సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు స్పందించి భూ రికార్డులను పరిశీలించారు. తహసీల్దార్ ఆర్డీవో సర్వేర్లతో కలిసి అన్ని రికార్డులను పరిశీలించిన అనంతరం నిజ నిర్ధారణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

డీఏ, పీఆర్సీలను వెంటనే ప్రకటించాలి

- తపస్ మండల అధ్యక్షులు తీగుళ్ల స్వామి



నవతెలంగాణ-నార్సింగి

ఉపాధ్యాయులకు అందవలసిన డీఏ పీఆర్సీ, పెండింగ్ బిల్లులను వెంట నే చెల్లించాలని తపస్ మం డల అధ్యక్షులు తీగుళ్ల స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దాటవేత ధోరణిని వీడాలని, ఉపాధ్యాయులకు న్యాయ బద్దంగా రావల్సిన డీఏ, పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని, అందవలసిన బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు పూర్ణ చంద్రరావు, రామకృష్ణ, శివ రాములు, వెంకటేశం, రమేష్, ప్రసాద్, కిషన్, అశోక్, దీప, పుష్పలత, స్వప్న, లత, మాధవీ, లలిత పాల్గొన్నారు.

గాలి కుంటు వ్యాధికి టీకాలు తప్పనిసరి

- నర్సాపూర్ ఏరియా వెటర్నరీ హాస్పిటల్ ఏడీ డాక్టర్ జనార్ధన్ రావు



నవతెలంగాణ-కౌడిపల్లి

పశుపోషకులు తమ పశువులకు తప్పనిసరిగా గాలి కుంటు వ్యాధికి టీకాలు ఇప్పించాలని, పశువైద్య సిబ్బం దికి సహకరించాలని నర్సాపూర్ ఏరి యా వెటర్నరీ హాస్పిటల్ ఏడీ డాక్టర్ జనార్ధన్ రావు కోరారు. కౌడిపల్లి మండలం దేవులపల్లి గ్రామ పరిధిలో సామ్య తండా, కోమటి కుంట తాండలో గేదెలు, ఆవులకు గాలి కుంటు వ్యాధి నివారణకు మంగళవారం ముందు జాగ్రత్తగా టీకాలు ఇచ్చే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలాగే పశువైద్య సిబ్బంది ఏ రోజు రిపోర్ట్ ఆరోజే ఎప్పటికప్పుడు భరత్ పశుధన్ యాప్‌లో వ్యాక్సిన్, రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కౌడిపల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెవివో సుదర్శన్ పాని, వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్యసిబ్బంది సుజాత,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు

నల్ల బ్యాడ్జీలతో టీచర్ల నిరసన



నవతెలంగాణ-పాపన్నపేట

ఉపాధ్యాయులకు అందవలసిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని, డీఏలను, పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల వ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న ఉపాధ్యాయులకు, రావలసిన పెండింగ్ బిల్లులను ఇప్పటి వరకు చెల్లించలేదని వారు ఆరోపించారు. ఇంతవరకు కనీసం ఒక్క డీఏని కూడా ఇవ్వలేదన్నారు. ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బిల్లలను చెల్లించకపోవడం బాధాకరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాపస్ మండల శాఖ అధ్యక్షులు మంగ నర్సింలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఉపాధ్యాయులు వెంకటేశం, అంజా గౌడ్, ప్రవీణ్ ,కృష్ణ కాంత్, రమేష్ నింగప్ప, యాదయ్య, వేణుగోపాల్ రెడ్డి, మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

టీపీయూఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



నవతెలంగాణ-నిజాంపేట

టీపీయూఎస్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలు సుకన్య ఆధ్వర్యంలో 317 జీవోలో నష్టపోయిన ఉపా ధ్యాయులను స్థానిక జిల్లాలకు కేటా యించాలని పెండింగ్ డీఏలను వెంట నే ప్రకటించాలని నూతన పీఆర్సీని అమలు చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపూర్ ఉపాధ్యాయ బృందం నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, నరేష్, చంద్రకాంత్, షాదుల్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

నవతెలంగాణ-మెదక్‌టౌన్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకునిగా పని చేస్తున్న వేణుగోపాల్ రావు డాక్టరేట్ పొందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరిశోధన రంగంలో కళాశాల అధ్యాపకులు ఈ విధంగా కృషి చేస్తున్నందుకు ప్రశంసించారు. పరిశోధనలు వ్యక్తిగతంగా, కెరీర్ పరంగా అధ్యాపకులకు చాలా అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వేణుగోపాల్ రావు మాట్లాడుతూ డాక్టర్ దీపక్ పరేఖ్ పర్యవేక్షణలో ప్రొటీనేషన్ ఆఫ్ సింగిల్ వాల్డ్ కార్బన్ నానో ట్యూబ్స్ అండ్ ఇట్స్ అప్లికేషన్ అను అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

పెద్ద శంకరంపేటలో ఉపాధ్యాయుల నిరసన



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయా లని తపస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యా ప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు పెద్ద శంకరంపేటలో మంగళవారం ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఇతర అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుజరి రవి కాన్సిరామ్ జాదవ్ ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజేశ్వర్, మారుతి, రాణి, భారతి, ఉషారాణి, సుధీర్, రాధాకృష్ణ, గోపి ప్రసన్న, సాయ గౌడ్, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



నవతెలంగాణ-నిజాంపేట

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ముష్టి కృష్ణ (36) ఆదివారం రాత్రి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోయేసరికి చుట్టుపక్కల వెతకగా మంగళవారం కల్వకుంట సబ్ స్టేషన్ వెనకాల మృతి చెంది కనిపించినట్లు అతని మృతి పట్ల అనుమానం ఉందని మృతుని తల్లి బాలమణి ఫిర్యాదు చేసింది. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు నిజాంపేట ఎస్సై శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

కేజీబీవీ అసిస్టెంట్ కుక్ పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

-మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండల కేంద్రంలో కేజీబీవి పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని రాయపోల్ మండల విద్యాశాఖ అధికారి ఏ. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోస్టుకు స్థానికులైన మహిళలకు ఏడవ తరగతి చదివిన వారై, 300 మందికి వంట చేయగల సామర్థ్యం కలిగి అనుభవం కలిగిన వారు అర్హులని తెలిపారు. ఈ నెల 23 తేదీ నుంచి 29 లోపు దరఖాస్తుతో పాటు పాస్ ఫోటో, ఆధార్ కార్డ్, అనుభవం గల ధ్రువీకరణ పత్రాలు జతపరిచి పాఠశాల స్పెషల్ ఆఫీసర్‌కు అందజేయాలని పేర్కొన్నారు. అనంతరం ఇంటర్వ్యూ డెమో నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

జడ్పీహెచ్‌ఎస్‌కు ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలి

- ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గౌరీ



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి బండ పోసాని పల్లి గ్రామంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ కు ప్రహరి గోడ లేక నాటిన మొక్కలు బ్రతకడం లేవని పశువులు, పందులు వచ్చి స్వైర్య వ్యవహారం చేస్తున్నాయని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సూపరిండెంట్ కు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గౌరీ, వ్యాకాస కార్యదర్శి నరేందర్‌తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌరీ మాట్లాడారు. హై స్కూల్ ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బం దులకు గురవుతున్నారన్నారు. గ్రామంలోని కొందరు పాత శాల గ్రౌండ్లో జల్సాలు చేస్తున్నారన్నారు. గతంలో మందు బాబులు మందు తాగి కాలి బాటలను అక్కడే వదిలేసి వెళ్లిపోవడం కూడా పిల్లల తల్లిదండ్రులు గమనించారని మరోసారి గుర్తు చేశారు. వీటన్నిటిని అరికట్టాలంటే పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చింది?



నవతెలంగాణ-కౌడిపల్లి

గడిచిన పదేండ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం లబ్ధిదారులకు ఎన్ని ఇండ్లు మంజూరు చేసిందో రైతుల రుణమాఫీ ఏ మేరకు చేసిందో బహిరంగ సవాలుకు సిద్ధంగా ఉండాలని, బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పట్లూరి శ్రీనివాసరావు ప్రశ్నించారు. మంగళవారం ఆయన మండల పరిధి ధర్మసాగర్ గేటు వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను అంచలంచలుగా అమలు చేస్తుంటే ప్రజాదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గడచిన పదేండ్లల్లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేసిందని ఎంతమంది రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిందని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం నాయకులు మాత్రమే అక్రమంగా సంపాదించారని భూదోపిడీ, ఇసుక దందా కాంట్రాక్టులు ఇలా ఎన్నో అవినీతి కి పాల్పడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 10 నెలల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని నవంబర్ ఒకటవ తారీఖు కదా రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. అలాగే క్రమంగా ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చి వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రఘు పటేల్, ప్రవీణ్ రెడ్డి, రాములు, పోచ గౌడ్, కోర్ర శీను, సత్యనారాయణ, మల్లేష్, ఎర్ర శీను, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమే



నవతెలంగాణ-టేక్మాల్

మండలంలో చంద్రు తండా గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మణ్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రవీందర్‌కు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర పాఠశాలకు బదిలీ అయిన రవీందర్‌ను చంద్రు తాండా గ్రామ తాజా మాజీ సర్పంచ్ స్రవంతి సర్దార్, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులతో కలిసి ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 ఏండ్ల పాటు విద్యార్థులకు సేవలు అందించిన ఉపాధ్యాయులు రవీందర్ సేవలను వారు కొనియాడారు. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుకుని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం గ్రామానికి చెందిన నిఖిల్, సంపత్ కుమార్, ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులను ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్లకుర్తి, శేరిపల్లీ, అచ్చనపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, బాల్య నాయక్, దయానంద్ రెడ్డి, దుర్గయ్య, లక్ష్మణ్ తాండా పాఠశాల ఉపాధ్యాయురాలు మని రేఖ, తాజా మాజీ ఎంపీటీసీ మోహన్, డైరెక్టర్ చందర్, ప్రజా ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

రాయిలపూర్ ఉన్నత పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన



నవతెలంగాణ-కౌడిపల్లి

ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బిల్లలను చెల్లించకపోవడంపై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పెండింగ్ డీఏలు, పిఆర్సీని వెంటనే చెల్లించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అందవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, డిమాండ్ చేశారు. డీఏ, పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లులను ఇప్పటి వరకు చెల్లించలేదని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన సీపీఎస్ రద్దు విషయాన్ని మర్చిపోవడం, డీఏలను, పీఆర్సీలను ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తక్షణమే ఇస్తామని చెప్పి ఇంతవరకు కనీసం ఒక్క డీఏని కూడా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాయిలపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

కూచారం గ్రామంను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్‌లు



నవతెలంగాణ-మనోహరాబాద్

ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్‌ల బృందం మంగళవారం మండలంలోని కూచారం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ప్రభుత్వం ద్వారా చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసుకున్న వైకుంఠ ధామం, సెగ్రిగేషన్ షెడ్, తెలంగాణ క్రీడా ప్రాంగణం, రైతువేదిక, మినీ ఫంక్షన్ హాల్, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, అంగన్వాడీ కేంద్రాలు వాటి పనితీరు గురించి సమాచారం అడిగి తెలుసుకున్నారు. అలాగే వివిధ శాఖల అధికారుల ను శాఖల పనితీరు గురించి సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో రోహిత్ సింగ్, ఐఆర్ ఎస్, సబీనా బేగం ఐఈఎస్, పి.చేతన్ నితిన్ ఐపీఎస్, సుమన్ ప్రీత్ కౌర్ ఐఎస్ఎస్, తేజస్ విష్ణు పాటిల్ ఐఎఫ్ఎస్ అధికారులు, ఎంపీడీవో యాదగిరి రెడ్డి, ఎంపీఓ లక్ష్మీ నరసింహులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ ప్రజలు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో అలసత్వం వద్దు

-జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు

నవతెలంగాణ-మెదక్‌టౌన్

వెల్దుర్తి మండలం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పీసీసీ, కేంద్రాలను క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పగడ్బందీగా నిర్వహించాలని ధాన్యం కొనుగోలు ప్రక్రియలో సిబ్బంది అలసత్వం చేయొద్దని, సరైన తేమను నమోదు చేయాలని, ధాన్యం కొనుగోలను రికార్డులలో నమోదు చేసి ఆన్లైన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

సైకిల్, ద్విచక్ర వాహనాల ర్యాలీని ప్రారంభించిన ఎస్పీ

నవతెలంగాణ-మెదక్‌టౌన్

అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి సైకిల్ , ద్విచక్ర వాహనాల ర్యాలీని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించి స్వయంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయన మాట్లాడుతూ నేరాలను అరికట్టడంలో లేదా ప్రకృతి వైపరీత్యాల లో ప్రజలకు మెరుగైన సేవలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అందించి వందలాది మంది జీవితాలను రక్షించే పోలీసు అధికారి ప్రాణాలకు అపారమైన విలువ ఉందని, అటువంటి వారు రోడ్డు ప్రమాదాల వల్ల పోలీసులు తమ ప్రాణాలను కోల్పోకూడదని, పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం ద్వారా అధికారులు అందరూ ప్రజలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. ర్యాలీలో అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ.ఎస్.మహేందర్, మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్, సాయుధ దళ డిఎస్పీ రంగ నాయక్, టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎఆర్ ఎస్సైలు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో అధికారుల పనితీరు మెరుగు

-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్‌టౌన్

జిల్లాలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయం మొదలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా అధికారులు సిబ్బంది సమయపాలన పాటించడం తోపాటు శాఖల పనితీరు మెరుగు పడటానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, జిల్లా పౌరసరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయాలను పరిశీలించి శాఖల పనితీరును సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో, అన్ని మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ,ఏరియా ఆసుపత్రుల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఈడియం సందీప్, సీసీటీవీ కెమెరాల టెక్నీషియన్ కాశీం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు కొనసాగిన ట్రెయినీ కలెక్టర్లు, ఐపీఎస్‌ల పర్యటన

- ఆదర్శ గ్రామం మల్కాపూర్‌లో ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్‌లు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని ఆదర్శ మల్కాపూర్ గ్రామంలో రెండవ రోజు ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పాఠశాలను సందర్శించి విద్యార్థులతో పరిచయం చేసుకొని మాట్లాడారు. పాఠశాలలోని ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి, విద్యార్థులకు విద్యా బోధన చేసే విధి విధానాలను, పద్ధతులను తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని వీధుల్లో కలియ తిరుగుతూ గ్రామంలో ఉన్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. మంచినీటి ప్లాంట్ దగ్గరికి వెళ్లి పరిశీలన చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి చేరుకొని ఇంటి యాజమాని, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందుతున్న వివిధ రకాల సంక్షేమ పథకాల అమలు తీరుపై వివరాలు సేకరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ వారి శాఖల పనితీరును అమలు చేస్తున్న అభివృద్ధి పనుల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ బృందంలోని ఐదుగురు సభ్యులతో పాటు తూప్రాన్ ఎంపీడీవో శేషాద్రి, ఆర్అండ్‌బీ డీఈ, ఏఈ, పంచాయతీ కార్యదర్శి అరుణ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

వడ్లలో తాలు, తేమశాతం లేకుండా చూసుకోవాలి

- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-వెల్దుర్తి

రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు వడ్లలో తాలు, తేమ శాతం లేకుండా చూసుకోవాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా రైతులకు 500 పైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే వరి ధాన్యంలో తాలు తేమ శాతం లేకుండా తీసుకువచ్చినట్లయితే రైస్ మిల్లర్ నిల్వ చేస్తే మొలికితే ప్రభావం ముక్కి పోయే అవకాశం ఉంటుం దన్నారు. అలాంటి వడ్లను బియ్యంగా మార్చిన ప్పుడు ముక్కిపోయి రంగు మారిన బియ్యాన్ని సివిల్ సప్లైకి అందజేస్తే తిరిగి మీకు అవే బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అలాంటి బియ్యాన్ని మీరు ఎలా తింటారని అన్నారు. మీరు పండించిన ధాన్యాన్ని మీరే తింటారు. అందుకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని అందజేస్తే మీకు నాణ్యమైన బియ్యం అందించడం మా బాధ్యత అన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులకు అందు బాటులో 500 కొనుగోలు కేం ద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు ఎలాం టి ఇబ్బంది లేకుండా గన్ని బ్యాగులను సుతిలి టాపర్లు రవాణా సౌకర్యం సిద్ధంగా ఉంచామన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద డీఆర్డీఏ సిబ్బంది మండలంలోని ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన 24 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. సన్న రకం వడ్లకు అదనంగా రూ.500 బోనస్ అందజేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లకు ఒక వైపు దొడ్డు వడ్లకు మరోవైపు కాంటాలు ఏర్పాటు చేసి తూకం వేయిస్తామన్నారు. సన్న రకానికి ఎస్ మార్కుతో పాటు రెడ్ రకం సుత్తిలితో కుట్టి ప్రత్యేకమైన రైస్ మిల్లకు పంపడం జరుగుతుందన్నారు. ఈయన వెంట తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తహసీల్దార్ రాజు ఆర్ఐ జయభారత్ రెడ్డి ఉన్నారు.

పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ డివిజనల్ పోలీస్ స్టేషన్‌లో పరిధిలో డీఎస్పీ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసులు బైక్ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. డివిజన్ పోలీస్ కార్యాలయం నుంచి నర్సాపూర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో ఉన్న మాజీ డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భం గా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా చేసుకుం టామని పేర్కొన్నారు. విధులు నిర్వర్తిస్తు పదిమంది భారత జవాన్లు చైనాతో పోరాడి ప్రాణాలను కోల్పోయారు. అందు కు గుర్తుగా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుచేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్సై శివానంద్, మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్, శివ్వంపేట ఎస్సై మైహిపాల్ రెడ్డి, వెల్దుర్తి ఎస్ఐ రాజు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

మాసాయిపేట మండలంలో ఉపాధ్యాయుల నిరసనలు



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను 5 డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2023 జూలై నుంచి రావలసిన పీఆర్సిలను ప్రకటించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తాపస్ సంఘ జిల్లా నాయకులు రంగారెడ్డి, మాసాయిపేట అధ్యక్షులు కార్యదర్శిలు భద్రయ్య, ఝాన్సీ, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పెద్ద శంకరంపేటలో అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, పేట ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ స్టేషన్ నుంచి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్య క్రమంలో అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి, రేగోడ్, టేక్మాల్ ఎస్సైలు, పేట ఏఎస్ఐ సునీత పోలీస్ సిబ్బంది, శంకర్, అంజలి, సుధీర్, రాజు, రమేష్, మల్లేశం, పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన ట్రైనీ ఐఎఫ్ఎస్, ఐపీఎస్ అధికారులు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో రెండవ రోజు ట్రైనీ ఐఎఫ్ఎస్, ఐపీఎస్ అధికారులు సోను, ఫార్మర్, అరుణ్ కుమార్ సింగ్, బోసలే అక్షయ్, దినకర్, మనీష్, కన్సల్ కె యం ప్రియాంకలు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, క్రీడా ప్రాంగణంతోపాటు గ్రామపం చాయతీలోని పలు రికార్డులను పరిశీలించి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధులత, ఎంపీఓ వైద్యం శ్రీనివాస్, ఏపీఓ అంజిరెడ్డి, గ్రామ కార్యదర్శి మల్లేశం, ఉపాధి హామీ ఈసీ ముజీబ్, టీఏ మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశం, తారా సింగ్, నాగేష్, చంద్రశేఖర్, ప్రసాద్, సంతోష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీప్రసాద్ గ్రామస్తులు సిబ్బంది పాల్గొన్నారు.

మాలల మహాపాదయాత్రకు తరలి రావాలి

-మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ



నవతెలంగాణ-కొమురవెల్లి

భద్రాచలం నుంచి ప్రారంభ మయ్యే మాలల మహా పాదయా త్రకు తరలి రావాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని పోలీస్ బొమ్మ వద్ద మహాపాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో పిల్లి సుధాకర్ నేతృత్వంలో మాలలు వేలాదిగా తరలి రావాలన్నారు. మాలల అభ్యున్నతి కోసం దళితుల ఐక్యత కోసం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల భవిష్యత్తు ప్రధాన ధ్యేయంగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ వేలాది కిలోమీటర్ల పాదయాత్రకు నడుం భిగించడం హర్షనీయం అన్నారు. ఈనెల 25న జరిగే పాదయాత్రకు రాష్ట్ర నలుమూలల నుంచి మాలలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సిలివేరు సిద్ధప్ప, జిల్లా నాయకులు తలారి కిషన్, మండల అధ్యక్షులు కిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు తుక్కు సతీష్ కుమార్, యూత్ అధ్యక్షులు సనాధి కరుణాకర్, మద్దూరి కనకయ్య, మ్యాకల మల్లేశం, గోజన నవీన్, మ్యాకల మనోజ్, సిలివేరి మల్లేశం, పాకనటి మల్లయ్య, పాకనాటి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారం మానుకోవాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దానిని మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు మామిడి కృష్ణ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తూ మున్సిపల్‌లో చేపట్టవలసిన పనులపై దృష్టి పెట్టిందన్నారు. అంతేకాకుండా పెండింగ్లో ఉన్న బస్టాండ్ పనులను ప్రారంభం అయ్యేలా చేసిందన్నారు. రైల్వే అధికారులు వారికి సంబంధించిన రింగురోడ్డు పనులు కొనసాగిస్తున్నారని, మిగతా పనులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో రైతుకు న్యాయం చేసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సంగాపూర్ చౌరస్తాలో ఉన్న రైతుతో మాట్లాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్న నేపథ్యంలో ఢిల్లీ వాలా హోటల్ నుంచి కోట మైసమ్మ వరకు రోడ్డును పూర్తిచేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

నిర్వాసితులకు ప్యాకేజీ, ప్లాట్లు అందించాలి

నవతెలంగాణ-గజ్వేల్

కొండపోచమ్మ, మల్లన్న సాగర్ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో అందవలసిన ప్యాకేజీ, ప్లాట్లు అందించాలని బీజేపీ మండలం ఉపాధ్యక్షులు బారు అరవింద్ డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సర్వం కోల్పోయి గజ్వేల్, ములుగులో ఉన్న నిర్వాసితులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు

నంగునూరులో బంద్ ప్రశాంతం..



నవతెలంగాణ-నంగునూరు

సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయంలో ఇటీవల ఆగంతకుడు విగ్రహాన్ని ధ్వసం చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో పలు హిందూ సంఘాలు బంద్‌కు పిలుపు నివ్వడంతో వర్తక, వాణిజ్య వ్యాపారస్తులు,హెూటల్ యజమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దుకాణాలు మూసివేశారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై ఇటీవల దాడులు చేయడం హేయమైన చర్యలని కొందరు వ్యక్తులు కావాలని కవ్వింపు చర్యలకు పాలు పడుతున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం హిందూ ధర్మం, దేవాలయాలపై దాడులు జరగకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందు సంఘాల నాయకులు చౌడు చెర్ల వెంకట్రామిరెడ్డి, వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి, గొనేపల్లి శివ ప్రసాద్, శ్రీధర్ గౌడ్,సురేందర్ రెడ్డి, జీడిపల్లి రజనీకర్ రెడ్డి, సతీష్ గౌడ్, నరేష్‌లు పాల్గొనగా బంద్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్దిపేట రూరల్ సీఐ ఎం. శ్రీను, రాజగోపాల్ పేట ఎస్ఐ ఆసీఫ్ నేతృత్వంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న సందర్భంగా బంద్ నుంచి విద్యా సంస్థలకు మినహాయింపు ఇచ్చారు.

కంది పంటలో జాగ్రత్తలు తీసుకోవాలి..



నవతెలంగాణ-నంగునూరు

కంది పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వ్యవసాయ అధికారి గీత వివరించారు. మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో ఓ రైతు వ్యవసాయ క్షేత్రంలో కంది పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కంది పంట పూత, పింద దశలో ఉందని ఈ దశలో ఆశించి తీవ్రస్థాయిలో పంటను నష్టపరిచే పురుగుల నియంత్రణకు రైతులు చేయవలసిన సస్య రక్షణ చర్యల పై అవగాహన కల్పించారు. శనగ పచ్చ, మరుక మచ్చల పురుగు పెనుబంక, కాయ తొలిచే ఈగ నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.


జూట్ బ్యాగ్స్, ఫుడ్ ప్రాసెసింగ్‌పై ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సిద్దిపేట

కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఆఫ్‌డియేషన్ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో జూట్ బ్యాగ్ తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్‌పై నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణ నిర్వాహకులు డాక్టర్ గడ్డం సుదర్శన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్, స్కిల్ డెవలప్‌మెంట్ పై శిక్షణలు 30 రోజులపాటు ఇస్తున్నామని తెలిపారు. శిక్షణ పొందిన వారికి భారత ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ అందిస్తామన్నారు. అదేవిధంగా వ్యాపారాన్ని ఎలా ప్రారంభించాలి, వ్యాపార నమోదు ప్రక్రియ, మార్కెటింగ్ విధానం, ఫైనాన్సు, తదితర అంశాలపై శిక్షణ, సూచనలు, సలహాలు ఇస్తామన్నారు. శిక్షణ పొందడానికి 9494959108కి ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని ఆసక్తి గల యువతకు సూచించారు.

వంద శాతం పన్నుల వసూలుకు చర్యలు

- మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణ ప్రజల నుంచి ఇంటి పన్ను, నీటి పన్ను 100 శాతం వసూలు చేసేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ సిబ్బందికి సూచిం చారు. మంగళవారం పట్టణానికి చెందిన సత్య నారాయణ రెడ్డి తన ఇంటి పన్ను రూ. 2,78,456 మున్సిపల్ కార్యాలయం లో చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీకాంత్, బిల్ కలెక్టర్ నరేష్, పాల్గొన్నారు.


విద్యార్థులతో అవగాహనా పోస్టర్ విడుదల



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజ్వేల్ ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు చేత పోస్టర్ విడుదల చేశారు. ఇందులో విద్యార్థులు ఆంగ్ల కవులను గూర్చి పోస్టర్ తయారుచేసి వారి గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్ గణపతి రావు మాట్లాడుతూ మారుతున్న కాలానికనుగుణంగా విద్యార్థులు ఆంగ్ల భాషా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. అలాగే కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ డి వెంకటేష్ మాట్లాడుతూ నేటి యుగంలో కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో అవసరమని అన్నారు. కళాశాల అకాడమీకి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం భవాని మాట్లాడుతూ వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ ఎస్ మహేందర్ ఆంగ్ల అధ్యాపకులు పద్మ, భావన, ఇతర విభాగ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.


రాజగోపాల్ పేటలో ధర్మగ్రహ దీక్ష



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంగళవారం నంగునూరు మండలం రాజగోపాల్ పేట ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న సమయంలో ధర్మగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బీరకాయల తిరుపతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వినోద, పాఠశాల ఉపాధ్యాయులు మురళీకృష్ణ, బాలాంజనేయులు, సతీశ్ కుమార్, శంకార్, శ్రీనివాస్ రెడ్డి, ఖదీర్ బాబా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రూమ్ టు రీడ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి ప్రాథమిక పాఠ శాలలో రూమ్ టు రీడ్ సంస్థ ఆధ్వర్యంలో పేరెంట్ క్యాలెండర్ సెక్టోరియల్ ఆఫీసర్ భేతీ భాస్కర్ చేతుల మీదుగా ఆవిష్కరించరు. విద్యార్థులు సులువుగా బొమ్మలను చూస్తూ చదివే విధంగా ఈ క్యాలెండర్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు రూమ్ టు రీడ్ సంస్థ జిల్లా జిల్లా కోఆర్డినేటర్ మధులు పాల్గొన్నారు.


నూతన ఎంపీఓకు సన్మానం



నవతెలంగాణ-అక్కన్నపేట

మండల నూతన ఎంపీఓగా బాధ్య తలు చేపట్టిన గుగులోతు మోహన్ నాయక్‌కు గోర్ సేనా జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోర్ సేన ఆంగోతు రాజు నాయక్, తిరుపతి నాయక్, సతీష్ నాయక్, పాల్గొన్నారు.


పిడుగు పడి ఆవు మృత్యువాత



నవతెలంగాణ-అక్కన్నపేట

పిడుగు పడి ఆవు మృత్యువాత పడ్డ ఘటన అక్కన్నపేట మండలం లోని రామవరం గ్రామంలో చోటు చేసుకుంది. రైతు జాతరకొండ రమేష్ తెలిపిన వివ రాల ప్రకారం సోమవారం రాత్రి కురిసిన వర్షాలకు బావి వద్ద ఉన్నటువంటి ఆవుపై పిడుగు పడి మరణించిందన్నారు. లక్ష రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన ఆవు మృత్యువాత పడడంతో కన్నీ రు మున్నీరుగా వినిపిస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యుత్ స్తంభంను ఢీ కొట్టిన బైక్.. వ్యక్తి మృతి



నవతెలంగాణ-మర్కుక్

బైక్ అదుపు తప్పి విద్యుత్ స్తంభంను ఢీ కొట్టింది ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. మర్కుక్ పోలీసుల కథనం ప్రకారం వివరాల ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన అచ్చంగారి ఆశోక్ (36), జగదేవపూర్ మండల పరిధిలోని రాయవరం గ్రామానికి బంధువుల దగ్గరకు వెళ్ళి, తిరుగు ప్రయాణంలో మార్గ మధ్యలో అంగడికిష్టాపూర్ గ్రామ ప్రధాన కూడలి వద్ద బైక్ అదుపు తప్పి విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టి తీవ్ర గాయాలయ్యాయి. ఇది చూసిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైద్రాబాదులోని ఓ ప్రయివేటు ఆసుపత్రి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతిడి సునీత భార్య ఫిర్యాదు మేరకు మర్కుక్ ఓ.దామోదర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

- నల్ల బ్యాడ్జీలతో నిరసన



నవతెలంగాణ-కొండపాక

ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏలు, పీఆర్సీ పెండింగ్ బిల్లుల సమ స్యలను పరిష్కరించాలని టీపీయూఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వంగ నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ ఉద్యమ కార్యాచరణలో భాగంగా మంగళవారం కొండపాక మండలం బందారం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది జూలై నుంచి రావాల్సిన పీఆర్సీని ప్రకటించాలని ఉపాధ్యాయులకు రావాల్సిన 5 డిఏలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రం, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, భాగ్యలక్ష్మి, బాల కనకయ్య, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, బాల్ రెడ్డి, శ్రీనివాస్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యుడు చొప్పరి రవికుమార్



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలో అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ, ఎంఈఓ, కార్యాలయాలను వెంటనే ఏర్పాటు చేయాలని. సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దూల్మిట్ట మండల కేంద్రంలోని పార్టీ శాఖ 6 వ మహాసభ డి.మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ దూల్మిట్ట మండలం ఏర్పడి నాలుగేండ్లు పూర్తికావస్తున్న ఇప్పటికీ పూర్తిస్థాయి మండలం కార్యాలయాలు లేకపోవడంతో ప్రజలు తిరిగి మద్దూరు మండలానికి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. శాంతి భద్రతలు కాపాడాలంటే పోలీస్ స్టేషన్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు .మండల పరిషత్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ఎంపీటీసీల పరిధిని రీషెడ్యూల్ చేయాలని కోరారు. మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అన్ని రకాల అధికారులు అందుబాటులో ఉండే విధంగా కార్యాలయం వెంటనే ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తీర్చాలని కోరారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ మహాసభలో గ్రామానికి సంబంధించిన అనేక సమస్యలపై తీర్మానాలు చేశారు. ప్రధానంగా కోతుల సమస్య, వీధి కుక్కల సమస్య, వాగు నుంచి రైతులు వాగు అవతల సైడు పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాబట్టి వెంటనే చెక్ డ్యాముల రోడ్లను నిధులు కేటాయించి మరమ్మతులు చేయాలని తీర్మానం చేశారు. నూతన కార్యదర్శులుగా మొదటి శాఖ కార్యదర్శిగా పోతురాజు రాజేందర్, రెండవ శాఖ కార్యదర్శిగా ముంగి ప్రభాకర్‌లను ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ నాయకులు చొప్పరి ప్రసాద్, సత్యనారాయణ, సిద్ధులు, మనీ, మహిపాల్, నరసింహులు, సిద్ధులు, కనకయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల తోటలకు ఊరట

- సూక్ష్మ నీటి సేద్యపు పై రైతులు దృష్టి




నవతెలంగాణ-గజ్వేల్

సూక్ష్మనీటి సేద్యపు పథకాన్ని నమ్ముకొని కూరగాయల తోటలు సాగుచేస్తున్న రైతులకు స్వల్ప ఊరట లభించింది. ఎన్నోఏళ్ల నిరీక్షణ తర్వాత 10వేల ఎకరాల కూరగాయల తోటల్లో డ్రిప్పును సాగు చేయటానికి రూ.5.30కోట్లు మంజూరు య్యాయి. కూరగాయలు, పండ్ల సాగు చేసే రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కొన్నేళ్లుగా సూక్ష్మనీటి సేద్యపు పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీ పై పరికరాలు అందజేస్తున్నారు. 5 ఎకరాలలోపు భూమి ఉన్న సాధారణ రైతులకు 80శాతం, ఆపైన భూమి ఉన్న రైతులకు 80శాతం సబ్సిడీపై సూక్ష్మనీటి పథకం కింద బిందు డ్రిప్పు స్పింకర్ల పరికరాలను అందిస్తున్నారు. కానీ సరిపడా బడ్జెట్ కేటాయించకపోవడం వల్ల కొన్నేళ్లుగా దరఖాస్తులకు మోక్షంకలగడం లేదు. చాలా కాలం నిరీక్షణ తర్వాత తాజాగా ప్రభుత్వం జిల్లాలోని కూర గాయ తోటల్లో డ్రిప్పు పరికరాల కోసం రూ.5.33కోట్ల నిధు లను కేటాయించింది. ఈ నిధులతో 11 వేల ఎకరాల పైగా ఎకరాల్లో డ్రమ్ విస్తరించాలని కూడా టార్గెట్ నిర్దేశించారు. జిల్లాలో కొన్నేళ్లుగా పథకానికి సంబంధించి సుమారు 4వేల దరఖాస్తులు పెండింగ్లో ఉంటున్నాయి. ప్రస్తుతం విడుదలైన నిధులతో కేవలం 1000 కి పైగా పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించే అవకాశం లేకుండాపోయిందని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు. దీనివల్ల మిగ తావారికి మళ్లీ నిరాశే మిగిలిన పరిస్థితి కనిపిస్తుంది. ఇకపోతే స్ప్రింక్లర్ల కోసం రూ. 97లక్షలు మంజూరు చేసిం ది.గజ్వేల్ ప్రాంతంలో క్రిప్పు ద్వారా కూరగాయల సాగు ఈ చెక్కన జిల్లాలో 516 యూనిట్లకు మాత్రమే పరికరాలు అందించే అవకాశం మాత్రమే కలిగిం ది. పండ్ల తోటలకు మరీ కంటితుడు పుగా కేవలం 19 ఎకరాల్లో డ్రిప్పు కోసం కోసం రూ.40 లక్షలు మాత్రమే మంజూరయ్యాయి. అయితే ఆయిల్ ఫామ్‌కు ఎప్పటిలాగానే పెద్దపీట వేస్తూ నాలుగు వేల ఎకరాలలో విస్తరణకు రూ7.85 కోట్లు మంజూరయ్యాయి. సాధారణ పంటలు కంటే ఉద్యానవన పంటలు పండ్లు కూరగాయలు తదితరులను మరింత ప్రభుత్వం ప్రోత్సహిస్తే బాగుంటుందని రైతులు బావిస్తున్నారు.

సీఎంకు చిత్తశుద్ధి ఉంటే ఎకరాకు రూ.12 లక్షలు ఇవ్వాలి

- కాంగ్రెస్ నేతల డ్రామాలు నిర్వాసితులు నమ్మరు
- బీఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి




నవతెలంగాణ-గజ్వేల్

సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే తాము నిర్వాసితులకు ఎకరాకు ఆరు లక్షలు ఇచ్చామని అదే నిర్వాసితులకు ఇప్పుడు రూ.12 లక్షలు ఇవ్వాలని బీఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము నిర్వాసితులకు అన్యాయం చేశామని కాంగ్రెస్ వాళ్లు ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని నిర్వాసితులకు న్యాయపరమైన పరిహారం ఇవ్వాలని కోరారు. రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న డ్రామాలు మల్లన్న సాగర్ నిర్వాసితులు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ అధికారం వచ్చి పది నెలలు గడుస్తున్నా నిర్వాసితులకు రావలసిన ప్యాకేజీ ఎందుకు విడుదల చేయడం లేదన్నారు. కనీసం ప్రాజెక్టుల్లో ఇండ్లు భూములు కోల్పోయిన నిర్వాసితుల మీద సీఎం సమీక్ష పెట్టిన దాఖలాలు లేవన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసితుల కోసం నేను దీక్షలు చేసి దీక్షా సమయంలో ఎకరాకు రూ.12 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేసిన ప్రస్తుత సీఎం కు గుర్తులేదా అని ప్రశ్నించారు. 2013 చట్టం ప్రకారం అన్ని వసతులు కల్పించిన తర్వాతనే మల్లన్న సాగర్, కొండపోచమ్మ జలాశయం నిర్వాసితులను గ్రామాల నుంచి తరలించినట్లు గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకత్వం నిర్వాసితుల తరుపున పోరాటం చేస్తుందని అన్నారు.65 ఏండ్లు నిండిన వారికి ప్యాకేజ్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలం అధ్యక్షులు బెండ మధు, ఆత్మ కమిటీ మాజీ చైర్మెన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య శ్యామల మల్లేశం, నరేష్, కరీం, నవాజ్ మీరా, మామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

- జిల్లా పంచాయతీ అధికారి దేవకీ దేవి



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి ఆదేశాల మేరకు యుద్ధప్రాతిపదికన రెండు రోజుల్లోనే నంగునూరు మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా పంచాయతీ అధికారి, నంగునూరు మండల ప్రత్యేక అధికారి దేవకీ దేవి ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలోని వివధ శాఖల అధికారులు హాజరైనారు. ఎంపీడీఓ బి.లక్ష్మప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీజన్ ప్రారంభమై పది రోజులు దగ్గర పడుతున్నాయని వెంటనే వ్యవసాయ శాఖ, ఐకేపీ, సోసైటి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రతి సమస్యకు పరిష్కారం చూపేందుకు పంచాయతీ కార్యదర్శులు సమర్థవంతంగా పని చేయాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షణ చేస్తూ కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు మంజూరైన మూత్ర శాలలు గ్రామంలో పని చేసే మేస్త్రిలకు అప్పగించి పనులు పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని సక్రమంగా అమలు చేసే విధంగా పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని కోరారు. పాఠశాలల్లో స్కావెంజర్ల నియామకం పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ అధికారి గీత, తహసీల్దార్ జి.సరిత, మిషన్ భగీరథ ఎఈ నర్సింగరావు, మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, ఐకేపీ ఏపీఎం మహిపాల్, ఎంపీఓ సత్యనారాయణ తదితర శాఖల అధికారులు తమ నివేదికను చదివి వినిపించారు. ఈ సమావేశం లో సోసైటి చైర్మెన్ కోల రమేశ్ గౌడ్, ఎంపీడీఓ బి.లక్ష్మప్ప, సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, ఇరిగేషన్ అధికారి రాజు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

పోలీస్ విధులపై విద్యార్థులకు అవగాహన

- హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్




నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం హుస్నాబాద్ ఏసిపి సతీష్ , సీఐ శ్రీను, ఎస్ఐ మహేష్, సిబ్బందితో కలసి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధులు, పోలీస్ స్టేషన్ ఫంక్షన్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ రూమ్, రైటర్ రూమ్, లాకప్, రిసెప్షన్, పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాలు, నూతన చట్టాలు , టెక్నాలజీ పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని వివరించారు. సైబర్ నేరాల వలలో పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు ప్రజల ధన మాన ప్రాణ రక్షణ గురించి ఎల్లవేళలా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఏదైనా రక్షణ అవసరం ఉంటే పోలీసుల సహాయం కావాలనుకుంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదా ర్థాలకు బానిసలు కావద్దని తెలిపారు. ప్రజల రక్షణ ధ్యేయం గా పనిచేస్తున్న పోలీసులు సంఘ విద్రోహ శక్తులతో పోరాడి అసువులు బాస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన పోలీస్ ప్రతి ఏడాది 21 అక్టోబర్ పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం చేసుకోవడం జరుగు తుంద న్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మిక, కర్షకులకు అండగా నిలిచేది ఎర్రజెండానే

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య



నవతెలంగాణ-కొండపాక

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తు ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అందుకు కార్మికులకు, కర్షకులకు, నిరుపేదలకు అండగా నిలిచేది ఎర్రజెండా నేనని ఎర్ర జెండా కార్మిక కర్షక నిరుపేదల విముక్తి కోసం నిర్వహించే పోరాటాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మీసా అయిలయ్య, యం.పోశయ్య అధ్యక్షతన మంగోల్, మేదినిపూర్ పార్టీ గ్రామ శాఖ మహాసభ మాత్ పల్లీ, మంగోల్లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో తమ రెక్కల కష్టంతో చెమటోడ్చి సంపదను సృష్టించే కార్మిక, కర్షకులను నిరుపేదలు అడుగడుగునా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమ దోపిడీకి గురిచేస్తున్నయన్నారు. ప్రయివేటీకరణ, కార్పొరేట్ విధానాలను అనుసరిస్తూ దోపిడీదారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండతో కార్మికుల, కర్షకుల హక్కులను కాలరాస్తున్నాయని దీన్ని వ్యతిరేకిస్తూ కార్మికులకు కర్షకులకు వీరికి అండగా నిలిచేది ఒక్కటే ఎర్రజెండా సీపీఐ(ఎం)యేనని అన్నారు. ఈ ఎర్రజెండాను గుండెలకు అద్దుకొని సీపీఐ(ఎం), సీఐటీయూ నిర్వహించే పోరాటాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని పోరాడాలని పిలుపునిచ్చారు. అలా పోరాడిన నాడే మన కార్మికుల,కర్షకుల నిరుపేదల కష్టాలు దూరమవుతాయని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు అంటే ప్రజలకు అనుకూలమై ఉండాలి ఆ కమిటీలన్ని కాంగ్రెస్ గ్రామ కమిటీలుగా ఉన్నాయని, వెంటనే కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మంగోల్, మేదినిపూర్, మాత్ పల్లీ గ్రామల్లో నెలకొని ఉన్న ప్రజా సమస్యలపైన సీపీఐ(ఎం),సీఐటీయూ కార్యకర్తలు గ్రామంలో ఐక్యంగా ఉండి ప్రజల మద్దతుతో పోరాటాలతో గ్రామ సమస్యలను పరిష్కరించుకోవలన్నారు. మంగోల్ శాఖ కార్యదర్శిగా మీస అయిలయ్య తిరిగి పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా, గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జిగా గొల్లపల్లి బాలగౌడ్‌ను ఎన్నుకున్నారు. మాత్పల్లి, మేదినిపూర్ నూతన శాఖ కార్యదర్శిగా యం.పోశయ్యను ఎన్నుకోన్నా రు.ఈ మహాసభలో మండల కమిటీ సభ్యులు తటోజు రవీంద్ర చారి, శాఖల సభ్యులు రాజయ్య, రాజు, యూసుఫ్, మల్లయ్య, బాలనర్సయ్య, భూమయ్య, బాలమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో
- పత్తి కొనుగోలు చేపట్టాలని సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ప్రాంతంలో రైతులు పండించే పత్తిని కొనుగోలు చేసేందుకు సీసీఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారంగా పత్తి కొనుగోలు చేపట్టాలని సీపీఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ చేర్యాల మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో తహసీల్దార్ మహమ్మద్ సమీర్ హమ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రైతులు పత్తి పంటను ప్రధాన పంటగా ఎంచుకొని వేలాది ఎకరాల్లో సాగు చేశారని, ఎండనక, వాననక రైతులు కష్టపడి వేలాది రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారని నేడు పత్తి పంట చేతికందే దశలో అమ్మకానికి రైతులు సిద్ధంగా ఉన్నప్పటికీప్రభుత్వం పత్తి మార్కెట్‌ను ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారీలు తమ ఇష్టం వచ్చిన రీతిలో పత్తికి ధర నిర్ణయించి రైతులను నిలువెల్లా దోసుకుం టున్నారని, దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పండించిన పత్తి పంటకు గిట్టుబాటు ధర రావడంలేదని, దళారీలు పెట్టిన ధరకు తమ పంటను గత్యంతరం లేక వదిలేసి పోతున్నారని ఇలాగే కొనసాగితే వేలాది రూపాయలు అప్పులు తెచ్చి పత్తి పంటకు పెట్టుబడి పెట్టి పెట్టుబడి సైతం తిరిగిరాని పరిస్థితుల్లో రైతులు నష్టపోయి విధి లేని పరిస్థితుల్లో అప్పులు కట్టలేక అసహనానికి గురై ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందన్నారు. రైతుల ఇబ్బందులు, వారి బాధలను గుర్తించి వెంటనే ప్రభుత్వం స్పందించి సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా పత్తి కొనుగోలను చేపట్టి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూడాలని విజ్ఞప్తిచేశారు. లేనిపక్షంలో ఈ ప్రాంత రైతులను ఏకం చేసి తమ పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, ఆముదాల నర్సిరెడ్డి, ముస్త్యాల ప్రభాకర్, గొర్రె శ్రీనివాస్, రేపాక కుమార్, ఎండి. కరీం, గుండ్ర రవీందర్, పొన్నమైన సిద్ధులు, గర్నపెల్లి చంద్రం, యాదారం బ్రహ్మయ్య, కొమ్ముల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొంటది

- రైతులు అధైర్య పడొద్దు.. ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

రైతులు అధైర్య పడద్దని అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని చిన్న గుండవెల్లి, బుస్సాపూర్, ఇరుకోడ్, తోర్నాల గ్రామాల్లో ఆయన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అకాల వర్షాలకు తడిసిన వడ్ల కుప్పలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ మను చౌదరితో ఫోన్లో మాట్లాడి తడిసిన దాన్యమును కూడా కొనుగోలు చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంట చేతికి వచ్చి దానిని అమ్ముకునే సమయంలో అకాల వర్షాలు పడడం దారుణమని, అయిన ప్పటికీ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తడిసినప్పటికీ తమ ప్రభుత్వం ఆ ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ప్రతిపక్షాల ఉచ్చులో ఇరుక్కోవద్దని, తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని రైతుల కోసం రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మరో వారం పది రోజుల్లో ఇందిరమ్మ కమిటీలు తుదిదశకు చేరుకుంటాయని, ఆ కమిటీల ద్వారా ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పథకాలను అమలు చేస్తామని, గత ప్రభుత్వంలో మంజూరై, మధ్యలో ఆగిపోయిన ఇండ్లకు సైతం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా సహాయాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మురళీధర్ శర్మ, ఏపీఎం విజయ నిర్మల, కాంగ్రెస్ మండల శాఖ నాయకులు అంజిరెడ్డి, రాములు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సదాశివరెడ్డి , దేవయ్యమల్లారెడ్డి ,మహేందర్ రెడ్డి, మంద పాండు, గ్రామ శాఖ అధ్యక్షులు పద్మారెడ్డి, కనకయ్య అంజిరెడ్డి మహిళలు పాల్గొన్నారు.

రైతు భరోసాతో రైతులకు మోసం



నవతెలంగాణ-కొమురవెల్లి

ఎన్నికలకు ముందు రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకు ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పి రేవంత్ రెడ్డి సర్కారు రైతులను మోసం చేస్తుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. మంగళవారం గురువన్నపేట ఆ పార్టీ శాఖ మాసభకు ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తీవ్రంగా ధ్వజమెత్తారు. రైతులకు రెండు లక్షల వరకు బ్యాంకు రుణాలు మాఫీ చేస్తానని చెప్పి అనేక కొర్రీలు పెడుతూ 40 శాతం మంది రైతులకు రుణాలు మాఫీ చేసి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల అప్పుడు అన్ని వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడేమో సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రైతులను మోసం చేసినట్టు కాదా అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే, రైతులను ఏకం చేసి సమస్యలు పరిష్కరించే వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. గురవన్నపేట గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు వేయాలని, ఫారెస్ట్ లోపల నుంచి బబ్బాయిపల్లి రోడ్డు వరకు తారు రోడ్డు వేయాలన్నారు. అనంతరం పార్టీ గ్రామ శాఖ కార్య దర్శిగా తడకపెల్లి శ్రీనివాస్‌ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్ను కోన్నారు. ఈ మహాసభలో తాజా మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, మండల నాయకులు తేలు ఇసారి, గ్రామ నాయకులు కృష్ణ అన్నె బోయిన ఐలయ్య, ఎల్లయ్య, చర్ల బిక్షపతి, కనకయ్య గౌడ్, బరిగే రాములు, కురుమ యాదగిరి, తేలు చంద్రం, బచ్చలి కరుణాకర్ పాల్గొన్నారు.

ఎస్ఆర్ శంకరన్‌కు ఘన నివాళులు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని స్వేరోస్ కార్యాలయం వద్ద జిల్లాధ్యక్షులు ఉప్పులేటి బాబు అధ్వర్యంలో గురుకులాల వ్యవస్థాపకుడు ఎస్ఆర్ శంకరన్ జయంతి దినోత్సవం మంగళవారం నిర్వహించారు. అయన చిత్రపటానికి స్వేరోస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బర్ల శంకర్, బిగుల్ల మోహన్, కాంపెల్లి నరేష్, ఉప్పులేటి శ్రీనివాస్, బెజ్జంకి శ్రీనివాస్, బెజ్జంకి రాజేందర్, జనగాం శ్రీకాంత్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే కఠిన చర్యలు

- మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట



అనుమతులు లేకుండా పట్టణంలో ఎవరైనా అక్రమంగా నిర్మాణాలు చేస్తే, ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలో పలు అక్రమ కట్టడాలను టీపీఓ దేవరాజు సిబ్బందితో కూల్చివేతలు చేయటం జరిగింది. స్థానిక పట్టణంలోని 23 వార్డులో శివాజీ నగర్‌లో రోడ్డు ఆక్రమణ చేసి ఐరన్ మెట్లు ఏర్పాటు చేసినవాటిని, మురికి కాలువ ఆక్రమణ నిర్మాణం, అదనపు ఫ్లోర్ యొక్క స్లాబ్ నిర్మాణాలను పోలీసుల సహకారంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా టీపీఓ మాట్లాడుతూ వీరందికి ఇదివరకే నోటీసులు జారీ చేయటం జరిగిందని, కానీ ఎలాంటి స్పందన లేకపోవడం వలన చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. పట్టణంలో నూతన గృహ యజమానులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, తీసుకున్న అనుమతులకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

అక్రమ రోడ్డును తొలగించిన ఇరిగేషన్ అధికారులు

- గ్రామస్తుల ఫిర్యాదుతో స్పందించిన అధికారులు
- సాయివెళ్లి కుంటకు హద్దుల ఏర్పాటు

నవతెలంగాణ-మద్దూరు





మండలంలోని మర్మముల శివారు సాయివెళ్లి కుంటలో అక్రమంగా నిర్మించిన మట్టి రోడ్డును పోలీస్ బందోబస్తుతో తొలగించినట్లు ఇరిగేషన్ ఏఈఈ సతీష్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది కుంటలో నుంచి అక్రమంగా మట్టి రోడ్డు నిర్మించడంతో అదే గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కుంట హద్దులను గుర్తించి కుంటలో అక్రమంగా పోసిన మట్టి రోడ్డును తొలగించినట్లు ఆయన తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-చేర్యాల



జనగామ నియోజకవర్గం చేర్యాల, బచ్చన్నపేట, దూలిమిట్ట మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ. 1లక్ష విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు రకాల వ్యాధులతో బాధ పడుతుండగా, వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఈ విషయం తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధుల మంజూరు చేయించడం జరిగిందన్నారు. చేర్యాల మండలంలోని ముస్త్యాల, వీరన్నపేట గ్రామాలకు చెందిన ఎలికట్టె అనురాధ, ఏ. స్వప్న, ధూళిమిట్ట మండలంలోని చెల్మితండాలో జాటోతు గౌరీ, బచ్చన్నపేట మండలంలోని కొన్నె గ్రామంలో ఏ. అంజయ్యలకు మంజూరైన చెక్కులను బాధితులకు అందజేసినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మిరుదొడ్డి



అక్బరుపేట-భూంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పర్సస్వామి తండ్రి పర్స నారాయణ గత నాలుగురోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ బక్కి వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు . ఆయనతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జిడిపల్లి రవి, దుబ్బాక పిఏసీఎస్ చైర్మెన్ శేర్ల కైలాష్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్, సుక్క రాజు, తదితరులు ఉన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-మద్దూరు



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి కోరారు. మంగళవారం మద్దూరు, దూల్మిట్ట, చేర్యాల, మండలాల్లోని రేబర్తి, గాగిల్లాపూర్, బైరాన్ పల్లి, బెక్కల్, కమలాయపల్లి, గ్రామాల్లో రేబర్తి, సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ వైస్ చైర్మెన్ ఇర్రి రాజిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం, కోల సాయిలు, మండల ఉపాధ్యక్షులు ముస్త్యాల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి వూట్ల శ్రీధర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడద తొలగించడానికి చర్యలు..

నవతెలంగాణ-సిద్దిపేట



35వ వార్డులో ఉన్న కుక్కల బెడదని తొలగించడానికి మున్సిపల్ సిబ్బంది సహకారంతో, కుక్కలను పట్టించినట్లు 35వ వార్డు బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కుక్కల మూలంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

నేడు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని కొన్ని వార్డుల్లో బుధవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ హౌసింగ్ బోర్డులోని లెవెన్ కె.వి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల సందర్భంగా పట్టణంలోని హౌసింగ్ బోర్డ్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, ప్రియదర్శిని నగర్, హరిప్రియ నగర్, టీచర్స్ కాలనీలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

ప్రతిభావంతులకు బస్‌పాస్‌లు అందజేత

నవతెలంగాణ-సిద్దిపేట



స్థానిక లైన్స్ భవన్‌లో లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక బస్ పాస్‌లు దాతల బొమ్మెర రాజేందర్ ఆర్థిక సహాయముతో నాల్గవ ఏడాది వారి కుమార్తె ప్రణవి పుట్టినరోజు సందర్భంగా అందించినట్లు లైన్స్ క్లబ్ ప్రతినిధి జోజి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయజ్యోతి మనోవికాస కేంద్రంలోని సుమారు 58 మంది విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోనును అప్పగింత

నవతెలంగాణ-కొండపాక



మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోల రాజు గత నెల 21 వ తేదీన మార్గం మధ్యలో తన సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో ఆయన కుకునూర్పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన ఎస్ఐ శ్రీనివాస్, సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదుచేసి ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఫోన్‌ను ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి పోలీస్ స్టేషన్లో తిరిగి అందజేశారు.

నిరుపేద మహిళకి కుట్టు మిషన్ అందజేత

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణానికి చెందిన నిరుపేద మహిళ జ్యోతికి వాసవి క్లబ్ యూత్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో కుట్టు మిషన్ అందించినట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐపీసీ గంప కృష్ణమూర్తి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి అయిత రత్నాకర్, రీజన్ చైర్మెన్ మాంకాల శ్రీనివాస్, జోన్ చైర్మెన్లు చింత రాజేంద్రప్రసాద్, తోడుపునూరు కృష్ణవేణి, వాసవి క్లబ్ యూత్ అధ్యక్షుడు అర్వపల్లి హరి కిరణ్, సెక్రెటరీ బుక శివ సంతోష్, రవి, కాసనగొట్టు శ్రవణ్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన ఉండాలి

- కార్డియాక్ సెంటర్ చైర్మెన్ డాక్టర్ భాస్కర్

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రపంచంలోనే అనేక దేశాల్లో క్యాన్సర్ వ్యాధి ఎక్కువగా వస్తుందని, అది రావడానికి గల కారణాలను విద్యార్థులు ఇప్పటి నుండే తెలుసుకుంటే క్యాన్సర్ బాధి నుంచి తప్పించుకోవచ్చని లోహిత్ సాయి హాస్పిటల్ , కార్డియాక్ సెంటర్ చైర్మెన్ డాక్టర్ భాస్కర్ సూచించారు. క్యాన్సర్ అవేరేనెస్ వీక్ 2024 లో భాగంగా మంగళవారం స్థానిక ప్రతిభ డిగ్రీ కాలేజీలో క్యాన్సర్ వ్యాధి గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు క్యాన్సర్ వ్యాధి బారినపడే వారి సంఖ్య పెరుగుతుందని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలు తొలిదశ లో గుర్తించి, తగు జాగ్రత్తలు తీసుకోవడంవల్ల వ్యాధి నుంచి కోలుకోవచ్చని అన్నారు. ప్రీవెన్షన్ ఇస్ బెటర్దన్ క్యూర్ అని సూచించారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గించాలని, బయట తీసుకునే ఫుడ్‌ను తగ్గించాలని, ప్రతిరోజు వ్యాయామం, యోగా లాంటివి చేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్ డాక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోర్డినేటర్ జోజి, హస్పిటల్ మేనేజర్ చంద్రశేఖర్, సిబ్బంది రమేష్, ఆంజనేయులు, స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన

- ప్రతి విద్యార్థి ఓపెన్ హౌస్ పై అవగాహన ఉండాలి
- పోలీసు అమరుల త్యాగాలను మరవద్దు
- పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌజ్ కార్యక్రమం





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ఓపెన్ హౌస్ కార్యక్రమం విద్యార్థిని, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతి విద్యార్థి ఓపెన్ హౌస్ పై అవగాహన కలిగి ఉండాలని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సీఐ సైదా అధ్యక్షతన ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ కార్యకలాపాలు, వాడే ఆయుధాల గురించి తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించమన్నారు. మత్తు పదార్థాల జోలికి పోకుండా ఉండాలని వాటి వల్ల జరిగే నష్టం గురించి వివరించమన్నారు. పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని పేర్కొన్నారు. సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. విద్యార్థినీ, విద్యార్థులు స్వయంగా ఆయుధాల గురించి తదితర అంశాల గురించి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో, జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వీడియో, ఆడియో రూపంలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఉన్న సీసీ కెమెరాలు వాటి వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించడం జరిగిందన్నారు. పోలీసు చట్టాలు పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థినీ, విద్యార్థులకు కమ్యూనికేషన్ విహెచ్ఎఫ్ సెట్ తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నమూనా డయాగ్రామ్ వేసి రాంగ్ రూట్లో వస్తే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయని, జీబ్రాలయం తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం సేవల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సెయింట్ మేరీ స్కూల్ , మహతి స్కూల్ , కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ల నుంచి సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సీఐ, సైదా , ట్రాఫిక్ సీఐ మురళి, రూరల్ సీఐ ముత్యంరాజు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్కూల్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ ఓపెన్ హౌస్ నిర్వహించి పోలీస్ స్టేషన్ పనితీరు పై విద్యార్థులకు అవగాహన కల్పించామని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థులకు మోటారు, వాహనాల చట్టం, ట్రాఫిక్ నిబంధనలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, పోలీస్ స్టేషన్ పనితీరుపై అవగాహన కల్పించామన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఉపయోగిస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి, స్టేషన్ రిసెప్షన్, రికార్డులు, స్టేషన్ రైటర్, టెలికాన్ఫరెన్స్, ఆన్ లైన్ ఎఫ్ఐఆర్, విహెచ్ఎఫ్ సెట్, ఈ చాలన్, టీఎస్ కాప్, ఆయుధాల గురించి సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరు చట్టాలు, సెక్షన్ల గురించి వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల: పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని చేర్యాల, మద్దూరు ఎస్ఐలు పి.నీరేష్, షేక్ మహబూబ్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధులు, పోలీస్ స్టేషన్ ఫంక్షన్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ రూమ్, రైటర్ రూమ్, లాకప్, రిసెప్షన్ తోపాటు పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాలు, నూతన చట్టాలు, టెక్నాలజీ గురించి, విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు పోలీసులు ప్రజల ధన మాన ప్రాణ రక్షణ గురించి ఎల్లవేళలా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఏదైనా రక్షణ అవసరం ఉంటే పోలీసుల సహాయం కావాలనుకుంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జగదేవపూర్/మర్కుక్ : పాఠశాల విద్యార్థులకు పోలీసులు వారి విధులను గురించి వివరించారు. మర్కుక్ మండలంలోని మోడల్ పోలీస్ స్టేషన్ లో గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్‌తో కలసి ఓపెన్ హౌస్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఓపెన్ హౌస్‌కు జగదేవపూర్, మర్కుక్, గజ్వేల్ మండల నుంచి విద్యార్థులు వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే శాఖ పరమైన విధులను గురించి అవగాహన కలిగించామన్నారు. 6 నుంచి 10 వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా స్టేషన్ రిసెప్షన్ గురించి వివరించారు. ఎఫ్ఐఆర్ అంటే ఏమిటి పోలీస్ స్టేషన్ వస్తే పిటిషన్ ముందుగా ఎవరిని సంప్రదించాలి అని వివరించారు. విద్యార్థులు కూడా చాలా ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం తుపాకుల గురించి వివరించారు. గన్ .303, ఏకే 47, పిస్తోల్ కార్బన్ గన్, మిషన్ గన్‌లను చూపిస్తూ వాటి గురించి క్లుప్తంగా వివరించారు. విద్యార్థులు వాటిని చేతితో తాకి ప్రత్యేక అనుభూతి పొందారు. పోలీసు అంటే ఏమిటి ఆర్మీ అంటే ఏమిటి సమాజంలో ఎవరి పాత్ర ఏమిటి అని వివరించారు. దేశం పట్ల విద్యార్థులు బాధ్యత కలిగి ఉండాలని తెలిపారు. దేశ సేవ చేయడంలో దేశాన్ని కాపాడడంలో మీ వంతు బాధ్యత కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రవీందర్, పోలీస్ సిబ్బంది, అక్షర పాఠశాల కరెస్పాండెంట్ రామస్వామి, ప్రిన్సిపాల్ సంతోషిజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక : శాంతి భద్రతల పర్యవేక్షణ, ప్రజల ప్రాణ రక్షణ కోసం నిర్విరామంగా శ్రమించేది పోలీసులు మాత్రమేనని, కర్తవ్య నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరులను మరవద్దని దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు అన్నారు. 'పోలీసు అమరవీరుల సంస్మరణ దినం' సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పోలీసులు నిర్వర్తించే విధులు, వినియోగించే ఆయుధాలు, పోలీస్ స్టేషన్ గదులు, పరిసరాలను అలాగే నూతన చట్టాలు, టెక్నాలజీ వినియోగం గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి, మిరుదొడ్డి ఎస్ఐలు హరీష్, పర్శరాములు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రాయపోల్: రాయపోల్, బేగంపేట పోలీస్ స్టేషన్ లలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఓపెన్ హౌస్ నిర్వహించడం జరిగిందని రాయపోల్ ఏఎస్ఐ కృష్ణంరాజు, బేగంపేట ఏఎస్ఐ అమృత్ అన్నారు. మంగళవారం రాయపోల్, బేగంపేట పోలీస్ స్టేషన్ లలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు పోలీసుల విధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ఆవరణ, ఎస్హెచ్ఓ రూమ్, స్టేషన్ రైటర్, లాక్ అప్స్, రిసెప్షన్, ఇన్చార్జి రూమ్, టెక్ టీం రూమ్, తదితర పరిసరాలను, వీహెచ్ఎఫ్ వైర్లెస్ సెట్, మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల గురించి, వారు నిర్వహిస్తున్న విధుల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించామన్నారు. పోలీస్ స్టేషన్లో దరఖాస్తు రాగానే విచారణ చేసి ఏ విధంగా కేసు నమోదు చేయడం జరుగుతుంది. నిందితులను అరెస్టు చేయడం, కేసు పరిశోధన చేయడం తదితర అంశాల గురించి వివరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అమరులైన పోలీస్ వీరుల గురించి తెలపామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కోహెడ : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్సై అభిలాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గురుకుల పాఠశాల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసులు ఉపయోగించే సాంకేతిక పరికరాలు, పోలీసుల పనితీరును గూర్చి విద్యార్థులకు వివరించారు. దేశ భవిష్యత్తును నిర్మించేది నేటి విద్యార్థులు అని తెలియజేశారు. లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి అనుగుణంగా బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, కానిస్టేబుల్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నంగునూరు : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నంగునూరు మండలం రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎం.డి.ఆసీఫ్ ఆయుదాల పని తీరు, చట్టాలు, విధి నిర్వహణలో పోలీసుల పాత్ర తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

తొగుట: ప్రతి విద్యార్థి దేశ భక్తి తోపాటు సామాజిక బాధ్యత వ్యహరించాలని తొగుట సీఐ ఎస్కె లతీఫ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తొగుట పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్ఐ రవికాంత్ రావు ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మర ణ దినోత్సవం సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐ మాట్లాడుతూ పోలీసుల వద్ద ఉన్న ఆయుధాలు ప్రజలకు ఉపయోగ పడేవి, ఆఫిసర్‌లకు ఉపయోగపడే ఆయుధాల గురించి తెలిపారు. ప్రజా ప్రతినిధుల భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పారు. పోలీసు విధుల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూ ర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు, ఉపా ధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సింప్లీ ఫ్రెష్ యాజమాన్యంపై పోరాడాలి

- సీపీఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో

నవతెలంగాణ-చేర్యాల



కార్మికులకు కనీస వేతనాలు, వసతులు కల్పించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్న సింప్లీ ఫ్రెష్ యాజమాన్యంపై కార్మికులు ఐక్యంగా పోరాడాలని సీపీఐ(ఎం) చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. మండల పరిధిలోని అర్జున పట్ల గ్రామంలో మంగళవారం ఆ పార్టీ గ్రామ మహాసభ శీర్ల కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ఆయన మాట్లాడుతూ నేడు ప్రయివేటీకరణ పేరుతో కార్పొరేటు కంపెనీలు శ్రామిక శక్తిని దోచుకుంటున్నాయని, శ్రమకు తగ్గ వేతనాలను చెల్లించకుండా సింప్లీ ఫ్రెష్ కంపెనీలో కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం లేదన్నారు. కార్మికుల మోటార్ సైకిళ్ళు ఎండకు ఎండి వానకు నాని పాడైపోతున్న పట్టించుకోవడంలేదని, వెంటనే మోటార్ సైకిల్ స్టాండ్ షెడ్డును నిర్మించాలని, కార్మికులకు విశ్రాంతి భవనంతో పాటు ఇతర వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను అమలు చేయాలని లేనిపక్షంలో కార్మికులను ఏకం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. అర్జున పట్ల గ్రామ శివారులో ఉన్న ఈ కంపెనీ యాజమాన్యం గ్రామపంచాయతీకి ఒక్క రూపాయి కూడా ఇంతవరకు పన్ను చెల్లించకుండా ఎగవేస్తున్నారని దీనిపై వెంటనే ఎంపీడీవో, సంబంధిత అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని గ్రామపంచాయతీకి పన్ను రూపేనా ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో దీనిపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ మహాసభలో ఆ పార్టీ నూతన గ్రామ శాఖ కార్యదర్శిగా సింగపాక బాలయ్యను, గ్రామ సోషల్ మీడియా బాధ్యునిగా డప్పు కిషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్, బర్గు లచ్చయ్య లింగంపల్లి కనకయ్య, భర్గు ప్రభాకర్, కన్నయ్య, కిష్టయ్య, నరసయ్య, రాజు, పోచయ్య, మహేందర్, బేతి రాజు, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదవుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

- యాదవ సంఘం మండల అధ్యక్షుడు పలుమారు సంతోష్

నవతెలంగాణ-కోహెడ



యాదవ కులస్తుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని యాదవ సంఘం మండల అధ్యక్షుడు పలుమారు సంతోష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ వారైనా తమను ఓట్లు వేసే ఓటర్లుగా మాత్రమే చూస్తున్నారని, కాంగ్రెస్ వెంట ఉంటే ఐనా రాజకీయంగా తమ సామాజిక వర్గానికి గుర్తింపు లభిస్తుందని ఆశపడితే ఇప్పుడు కూడా తమకు నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తంచేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేశామని తమను గుర్తించడంలో అలసత్వం జరుగుతుందని నిరాశ వ్యక్తం చేశారు. కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ప్రకటించిన కమిటీలో ఒక్కటైన యదవులకు కేటాయించకుండా యదవులను చిన్న చూపు చూశారని ఆవేదన వ్యక్తంచేశారు. యదవులను కేవలం ఓటర్లుగా చూసే విధానాన్ని ఇప్పటికైనా స్వస్తి పలకాలని అన్నారు. ఈ ధోరణి ఇలానే కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బండ వెంకటస్వామి, ఉపాధ్యక్షులు ఆవుల మల్లేష్,కార్యదర్శి తాడిశెట్టి దయనంద్, కోశాధికారి మల్లేష్, కార్యవర్గ సభ్యులు లెంకల సంపత్, లింగం, మహేందర్, కాయిత నాగరాజు, రాజు, మని, తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల కేంద్రంతోపాటు, మండల పరిధిలోని ఆకునూరు, కాశగుడిశెలు, దొమ్మాట గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను మంగళవారం జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వం అని, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ కారక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మేరు కృష్ణ, ఏఎంసీ చైర్మెన్ శ్వేత, పార్టీ గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆసరాగా సీఎం సహాయనిధి

- ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్



నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అనారోగ్యంతో బాధపడి నప్పుడు కార్పొరేట్, ప్రయివేట్ ఆస్పత్రుల్లో కూడా వైద్యం చేయించుకోవడానికి అవకాశం ఉంటుందని మెదక్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన తుప్పతి మంగమ్మకు రూ.60 వేల సీఎం సహాయనిధి చెక్కును అందజేయడం జరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ప్రగతి బాటలో నడిచినట్లని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యానికి గురై ప్రాణాలను పోగొట్టుకోవద్దన్న సంకల్పంతో వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆదుకోవడం కోసం సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ దౌల్తాబాద్ మండల ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు బండారు దేవేందర్, ఇందుప్రియాల్ తాజా మాజీ ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం, గజ్వేల్ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీలు అన్ని డ్రామారావే

- మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్



నవతెలంగాణ-గజ్వేల్

కేసీఆర్ ప్రభుత్వంలో పేపర్ లీకేజీలని డ్రామారావే చేసినట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటీఆర్ పేపర్ లీకేజీలు చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడినట్లు అన్నారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత కూడా అశోక్ నగర్ సెంట్రల్‌లో రోజుకు ఒక డ్రామా ఆడుతున్నారని దీనికి బీజేపీ నేతలు భజన చేస్తున్నారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో షెడ్యూల్ ప్రకారమే అన్ని పరీక్షలు నిర్వహిస్తారని దీన్ని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని అన్నారు. ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నట్లు ఆయన చెప్పారు. గత ప్రభుత్వంలో కనీసం విద్యాసంస్థలను పట్టించుకోలేదని ఆ పైగా ఉద్యోగాలు ఇవ్వవలసి వస్తుందని డ్రామారావు నాటకాలు ఆడినట్లు విమర్శించారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు నోరు మూసుకొని ప్రభుత్వం చేసిన సంక్షేమానికి సహకారం అందించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రాములు గౌడ్, ఆకుల ప్రభాకర్, అజ్గర్, శివారెడ్డి, నరసింహారెడ్డి, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా జగ్గయ్య గారి శేఖర్ గుప్త ఏకగ్రీవం

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా జగ్గయ్య గారి శేఖర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే పట్టణ శాఖ అధ్యక్షులుగా అత్తెల్లి శ్రీనివాస్ గుప్త ఎన్నిక కాగా, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నేతలు గంప శ్రీనివాస్ గుప్త, అయిత రత్నాకర్ గుప్త, జిల్లా అధ్యక్షులు కాచం నవీన్ గుప్త, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి గుప్త హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ మండల, పట్టణ శాఖ ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు ఏకగ్రీవం అవడం సంతోషంగా ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్యవైశ్యులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అయితే నూతనంగా ఎన్నికైన కార్యవర్గాలు గజ్వేల్ పేద ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు పదవులకు వన్నె తేవాలని ఆకాంక్షించారు. తమపై నమ్మకం ఉంచి మండల, పట్టణ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మంకాల శ్రీనివాస్ గుప్త, సముద్రాల హరినాథ్ గుప్త, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రావికంటి చంద్ర శేఖర్ గుప్త పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం..

గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడుగా జగ్గయ్యగారి శేఖర్ గుప్త, ఉపాధ్యక్షుడు మల్యాల వెంకటేశం గుప్త, ప్రధాన కార్యదర్శిగా సూర ఆంజనేయులు గుప్త, కోశాధికారి గంగిశెట్టి వెంకటేశం గుప్తలతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడుగా అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, ఉపాధ్యక్షుడుగా అయిత సత్యనారాయణ గుప్త, ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్ గుప్త, కోశాధికారి కొమురవెల్లి రమేష్ గుప్త ఎన్నిక కయ్యారు. సలహాదారులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.